ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 22, మార్చి 2023 16 పేజీలు



# షడ్రుచుల సమ్మేళనం

నేడు శోభకృత్ నామ సంవత్సర ఉగాది
ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పంచాంగ శ్రవణం నిర్వహణకు ఏర్పాట్లు

2లో...



కొత్తగూడెం, ప్రభాతవార్త :ఉత్తరాయణ, దక్షిణాయ ధ్వయ సంయుతం కాగా ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. చైత్ర శుద్ధ పాడ్యమి రోజు ఉగాది వస్తుంది. తెలుగు సంవత్సరంలో రాశి ఫలాలు, గ్రహ స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని గ్రహ శాంతులు లాంటివి జరిపించుకుని సుఖంగా ఉండేందుకు పంచాంగ శ్రవణం చేస్తారు. గ్రామాల్లోని ఆలయాల్లో ముఖ్యమైన స్థలాల్లో పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం పంచాంగ శ్రవణాన్ని నిర్వహిస్తారు.





2లో...

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ ప్రజల

























# కమ్యూనిస్టుల కంచుకోట భద్రాద్రి

**-ఏడు పర్యాయాలు ఎర్రజెండాను ఆదరించారు..**
**-మళ్ళీ ఆదరిస్తారన్న నమ్మకం ఉంది ..**
**-జనచైతన్య యాత్రకు అనూహ్య స్పందన**
**-రాష్ట్రప్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి**
**-రామరాజ్యం అంటూ సెంటిమెంట్‌తో మభ్యపెడుతున్న బిజేపీ**
**-కేంద్రంలో బిజేపిని గద్దె దించడమే లక్ష్యం ..**
**-సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**




**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**
భద్రాద్రి నియోజకవర్గం కమ్యూనిస్టుల కంచుకోట అని సీపీ(ఐ)యం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. జన చైతన్య యాత్రలో భాగంగా భద్రాచలం చేరుకున్న తమ్మినేని మంగళవారం స్థానిక సీపీయం కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సీపీయం పార్టీ పోటీ చేస్తుందని అన్నారు. మూడు సార్లు కుంజా బొజ్జయ్యను, మరో మూడు సార్లు సున్నం రాజయ్యను శాసనసభ్యులుగా ఎన్నుకున్నారని, అదేవిధంగా పార్లమెంట్ సభ్యుడిగా మిడియం బాబూరావును ఎన్నుకున్నారని, అదేవిధంగా మరోసారి కూడా భద్రాద్రి ప్రజలు సీపీయం పార్టీని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జన చైతన్య యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించిందని అన్నారు. ఆశేష ప్రజానీకం యాత్రను స్వాగతిస్తూ ఎర్రచొక్కాలు ధరించి, ఎర్రజెండాలు చేతబట్టుకుని ద్విచక్రవాహనాలపై ర్యాలీగా వచ్చి బ్రహ్మరథం పట్టారని అన్నారు. ఈ యాత్రలో భాగంగా ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన అనేక మంది రైతులను పరామర్శించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని చర్ల మండలానికి చెందిన కే.రాంబాబు అనే రైతు 5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని అప్పులు చేసి పంట వేసి సాగు చేస్తుండగా ఇటీవల సంబవించిన వడగాండ్ల వర్షం పంట మొత్తం పాడైపోయి, కళ్ళాల్లో ఉంచిన మిర్చి నీటి పాలై తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇలా అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోయి కన్నీరు మున్నీరుగా విలపిస్తుంటే ప్రభుత్వ అధికారులకు మాత్రం వారి బాధలు కనిపించనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు రైతుల పంట నష్టంపై నివేదికను తయారు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. సత్వరమే నష్టపోయిన రైతులందరికి సంబంధించిన పంటలపై నివేదకలు తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వం ముందు పెట్టాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని, రూ.20వేల నుండి రూ.50వేల వరకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

**-రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

భద్రాద్రి అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకోవాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. భద్రాచల దేవస్థానం పునఃనిర్మాణానికి విడుదల చేస్తానన్న రూ.100 కోట్లు, గత ఏడాది గోదావరి వరద బాధిత ప్రజలకై ప్రత్యేకంగా ఇండ్లు నిర్మాణానికి, వసతుల సౌకర్యాలకు రూ.1000 కోట్లు విడుదల చేస్తానన్న ముఖ్యమంత్రి కేసిఆర్ 100 పైసలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. వెంటనే నిధులను విడుదల చేసి ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని భద్రాచలం ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

**-రామరాజ్యం అంటూ సెంటిమెంట్‌తో మభ్యపెడుతున్న బిజేపీ .. పోతినేని**

సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ .. శ్రీరామజపం చేస్తూ రామరాజ్యం అంటూ సెంటిమెంట్‌తో ప్రజలను భారతీయ జనతా పార్టీ మభ్యపెడుతుందని ఆరోపించారు. శ్రీరాముడిపై ప్రేమ కనుక ఉంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ఆ 5 గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచలం అభివృద్ధికి దోహదపడాలని, అదేవిధంగా కాపర్ డ్యాం నిర్మాణం వలన ఇటీవల వచ్చిన వరదలకు భద్రాచల ప్రాంత వాసులు అల్లాడి పోయారని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం భద్రాచలంకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా పోలవరం ప్రాజెక్టు యొక్క ఎత్తును తగ్గించేలా సరైన ప్రణాళికలు తయారు చేసి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చుపెట్టి రాష్ట్ర ప్రజల విభజనకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. చివరికి ఆర్ఆర్ఆర్ సినిమాకు కూడా బిజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మతం రంగు పులమడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జన చైతన్య యాత్ర 450 కిలోమీటర్లు పూర్తి చేసుకుందని, ప్రజలందరూ కలిసి కమ్యూనిస్టు జట్టు కట్టి కేంద్ర ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉందన్నారు.

**-నియంతృత్వ పాలన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**-రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ మిడియం బాబురావు**

కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం వ్యవహారం చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామో .. నియంతృత్వ పాలనలో ఉన్నామో అర్ధం కావడం లేదని మిడియం బాబూరావు అన్నారు. గతంలో పరిశ్రమలు కానీ, ప్రాజెక్టులు కానీ అటవీ ప్రాంతంలో కట్టాలంటే స్థానిక గిరిజనులకు తెలిపి వారి గ్రామసభ ఆమోదం తదుపరి నిర్మించాలని, అలా కాకుండా కనీసం గ్రామసభ అంటే ఏంటో అవగాహన లేకుండా ప్రాజెక్టు అడ్వైజరీ కమిటీలను వారి స్వంతంగా నియమించి ప్రజల నిర్ణయం తీసుకోకుండా వారికి వారే నియంతృత్వ పాలన ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బిజేపీ యొక్క పనితీరును ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలే బిజేపీకి సరైన బుద్ధి చెపుతారని అన్నారు.

**-బిజేపీకి వ్యతిరేకులంతా ఒక తాటిపైకి వద్దాం**

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ వ్యతిరేకంగా పోరాడే వారంతా ఒకతాటిపైకి వద్దామని సీపీయం నేతలు తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్, మిడియం బాబూరావులు పిలుపునిచ్చారు. బిజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి కూడా తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కేంద్రంలోని బిజేపిని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేద్దామని అన్నారు. ఈ సమావేశంలో సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, సీపీయం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, ఎం.బీ.నర్సా రెడ్డి, సీపీయం భద్రాచలం మండల కార్యదర్శి గద్దం స్వామి, సీపీయం జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక, సీపీయం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, వై.వెంకటరామారావు, పి.సంతోష్, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాయోజిత పథకాల లక్ష్యాలను సాధించాలి

**- జిల్లా అధనపు కలెక్టర్ అబిలాషఅభినవ్**

**మహబూబాబాద్,మార్చి21,ప్రభాతవార్త:**
ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు ప్రజలకు అందించి లక్ష్యాలను సాధించాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ప్రభుత్వరంగ బ్యాంకు అధికారులతో ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, సాధించిన లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. బ్యాంకు మేనేజర్లు ప్రత్యేక చొరవతో ప్రజలకు ప్రభుత్వ పథకాల రుణాలు అందజేసి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. శాఖలలో బడ్జెట్ ఉండి గ్రౌండింగ్ కానివి త్వరగా గ్రౌండింగ్ చేయాలన్నారు. మెప్మా గ్రూపులకు బ్యాంకులింకేజి పథకాలు అందజేయాలని తెలిపారు. స్వయంసహాయక సంఘాలకు, రైతుల పనిముట్లు యూనిట్లకై చిన్నపరిశ్రమలు స్థాపించేందుకు, పౌల్ట్రీ వ్యాపారం కొరకు, పాడిపరిశ్రమలు, చిన్నపరిశ్రమలు స్థాపించుకునేందుకు బ్యాంకులు రుణాలు అందజేయాలని, ఏవైనా బ్యాంకులు రుణాలు అందించని పక్షంలో కరణాన్ని తెలుపాలన్నారు. బ్యాంకులవారిగా పంటరుణాల పనితీరు, రుణాల రెన్యువల్‌శాతం చాలా తక్కువగా ఉందని, జిల్లాలోని అర్హులైన అందరికి ఆర్ధికసాయం అందించి 90శాతం లక్ష్యాలు సాధించేలా చూడాలన్నారు. నాబార్డు వారి నుండి డిఆర్‌డిఏ ద్వారా పెద్దవంగర మండలంలోని చిట్యాల, వడ్డెరకొత్తపల్లి గ్రామాలలోని 90మంది స్వయం సహాయక మహిళలకు చిరుధాన్యాల ప్రాసెసింగ్‌యూనిట్, శిక్షణ కొరకు 10లక్షలు మంజూరుచేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా 30మంది ఒక బ్యాచ్‌గా మొత్తం మూడు బ్యాచ్‌లుగా వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షలో లీడ్‌బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణమూర్తి, ఆర్‌బిఐ అనిల్‌కుమార్‌కల్పోరి, ఎజియం చంద్రశేఖర్, డిఆర్‌డిఏ సన్యాసయ్య, డిటిడిఓ ఎర్రయ్య, ఆయాశాఖల అధికారులు సత్యనారాయణ, సూర్యనారాయణ, సుధాకర్, వివిధ బ్యాంకుల మేనేజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### తెలిపిన మంత్రి పువ్వాడ

(మొదటి పేజీ తరువాయి..)

జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని, ఈ సంవత్సరం రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను కలుగజేయాలని ఆకాంక్షించారు. అదేవిధంగా వర్షాలు బాగా పడి రాష్ట్రం పాడి పంటలతో, పసిడి కాంతులతో ప్రకాశించాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో తెలంగాణ సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

## షడ్రుచుల సమ్మేళనం

(మొదటి పేజీ తరువాయి..)



నూతన స వత్సరంలో తమ జాతకం, రాశి ఫలాలు ఎలా ఉండనున్నాయో ఆలయాల్లో అర్చకులను అడిగి తెలుసుకుంటారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విష్ణువు అతనిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంలో ఉగాది ఆచరణలోకి వచ్చిందని పురాణాలు పేర్కొంటున్నాయి. శాలివాహనుడు పట్టాభిషిక్తుడు అయిన రోజు ఉగాది పర్వదినంగా జరుపుకుంటారని మరో కథ చెబుతుంది. చైత్రశుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మదేవుడు సృష్టిని సృష్టించాడని పేర్కొంటున్నారు. ఉగాది యుగాది రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. యుగ అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైన రోజే ఉగాది. ఉగాది పండుగ రోజు ఇళ్ల గుమ్మాలను మామిడి ఆకులతో అలంకరిస్తారు. వాకిళ్లను శుభ్రపర్చుకుంటారు. తలంటుస్నానాలను ఆచరించి కొత్త బట్టలు ధరిస్తారు. కొత్త పనులు ప్రారంభిస్తారు. తిథి, వారం, నక్షత్రం, యోగం, కారణం ఐదు అంశాల గురించి పంచాంగ శ్రవణంలో ప్రస్తావిస్తారు. కవి సమ్మేళనాలు కూడా నిర్వహిస్తారు. కవులు కవితలు, పద్యాలు పాడుతారు. వ్యాపారస్తులు కొత్త దస్త్రాలను ప్రారంభిస్తారు. కొందరు కొత్త వాహనాలను కొనుగోలు చేసుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శిస్తారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఇళ్లల్లో షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఉగాది పచ్చడి సేవిస్తారు. మానవుడి జీవితంలో జరిగే అనుభవాలను ఈ పచ్చడి సూచిస్తుంది. బెల్లం, ఉప్పు, వేప పూత, చింతపండు, పచ్చి మామిడి కాయల ముక్కలు, కారంతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి భగవంతుడికి నైవేద్యంగా పెట్టి సేవిస్తారు. బెల్లం ఆనందానికి ప్రతీక. ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతాలు, వేప పూత బాధ కలిగించే అనుభవాలకు గుర్తు. చింతపండు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు ప్రతీక. మామిడికాయ ముక్కలు కొత్త సవాళ్లు. కారం సహనం కోల్పోయేటటువంటి పరిస్థితులకు గుర్తుగా నిలుస్తాయి. శోభకృత్ నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్నారు. కొత్త తెలుగు సంవత్సరంలో అన్ని శుభాలు జరగాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తారు. ఇదిలా ఉండగా షడ్రుచుల సమ్మేళనంలో భాగంగా వేప పూతను వాడుతారు. ఈ ఏడాది వేప చెట్లు ఎండిపోయి వేప పూత కరువైన పరిస్థితి ఏర్పడింది. చాలా చోట్ల వేప పూత రాలిపోయింది. కొన్ని చోట్ల వేప చెట్లు పూర్తిగా ఎండిపోయాయి. షడ్రుచులకు సంబంధించి ఒక్కొక్కటి ఒక్కొక్క అంశం గురించి తెలియజేస్తుంది. వివిధ రాజకీయ పక్షాల నాయకులు కూడా తమ తమ పార్టీ కార్యాలయాల్లో పంచాంగ శ్రవణ నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. కొత్త తెలుగు సంవత్సరంలో తమ రాజకీయ పార్టీల భవిష్యత్ ఎలా ఉండనుందో తమకు రాజకీయంగా అనుకూల వాతావరణం ఉందా తదితర విషయాలను వేదపండితులు చెప్పే పంచాంగ శ్రవణం ద్వారా తెలుసుకోనున్నారు. ఏది ఏమైనప్పటికీ తెలుగు సంవత్సరం ఉగాదిని అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు పంచాంగ శ్రవణం నిర్వహించేందుకు గ్రామాల్లో ఆలయాలను ముస్తాబు చేశారు. గ్రామాల్లో ఎక్కువ శాతం ఆలయాల్లోనే పంచాంగ శ్రవణం నిర్వహించిన అనంతరం భగవంతుని కృపకు పాత్రులై తీర్థప్రసాదాలను స్వీకరిస్తారు.

## 24న హరిచంద్రపురంలో దేవత విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

*కామేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం ఆర్కేపురం పంచాయితీ పరిధిలోని హరిచంద్రపురం గ్రామంలో అభయ ఆంజనేయస్వామి, శీతల పరమేశ్వరి, బొడ్డురాయి, ముత్యాలమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టాపనా మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ, గ్రామస్తులు మంగళవారం తెలిపారు. ఈ మహోత్సవం, మహాఅన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్టు వారు వెల్లడించారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

*కామేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామపంచాయితీలో సర్పంచ్ దారావత్ రాంజీనాయక్ అధ్యక్షతన గ్రామ అభివృద్ధి సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పురోగతిని, పాఠశాల, అంగన్వాడీ, ఆరోగ్యం తదితర శాఖల్లో సాధించిన ప్రగతిని పై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో పంచాయితీ సెక్రటరీ మాలోత్ రాజ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనచైతన్య యాత్ర సభకు పార్టీ శ్రేణులు తరలిరావాలి



*వైరా, మార్చి21,ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం మార్చి22న బుధవారం వైరా పట్టణంలో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జన చైతన్య యాత్ర బహిరంగ సభకు ఇంటికో బండి, ఇంటికో మనిషితో తరలిరావాలని కోరుతూ వైరా మండలంలో పలు గ్రామాల్లో, వైరా మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పార్టీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తూము సుధాకర్, బాజోజు రమణ, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, గుమ్మా నర్సింహారావు, శాఖా కార్యదర్శులు మాడపాటి రామారావు, ఒర్సు సీతారాములు, తోట కృష్ణవేణి, షేక్ మజీద్, సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, కురుగుంట్ల శ్రీనివాసరావు, వేదగిరి కళావతి, షేక్ షైనాబీ, బత్తుల ప్రమీల, చిత్తూరు మురళి, నల్లగొర్ల వెంకటేశ్వర్లు, కామినేని రవి, కిన్నెర మోతి, కొండారెడినడ, దేవుళ్ళ మంగా, భైరవ నాగేశ్వరరావు, రామకృష్ణ, గోపి, ఖాసిం, గఫూర్, ఇమామ్‌సాహెబ్, హేమంత్, మస్తాన్, గొర్రెముచ్చు నవీన్, గొర్రెముచ్చు జైపాల్, గొర్రెముచ్చు నాగరాజు, సీతారాములు, రాఘవులు, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రైలు కిందపడి వృద్ధుడి ఆత్మహత్య

*మధిర, మార్చి 21, ప్రభాతవార్త :*



వ్యక్తిగత కుటుంబ అనారోగ్య కారణాలతో విరక్తి చెందిన వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం దెందుకూరు సమీపంలో జరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించి రైల్వే జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మధిర, తొడ్లగోపవరం రైల్వే స్టేషన్ల మధ్య దెందుకూరు శుక్రవారిపేట ఊరు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కెఎం.ఎన్వో. 534/19 వద్ద యుపీ లైన్ పట్టాలపై ఎగువకు వెలుతున్న 22613 శ్రద్ధ సేతు ఎక్స్‌ప్రెస్ రైలు బండి క్రింద పడి తన వ్యక్తిగత కారణాలతో దెందుకూరు గ్రామానికి చెందిన కొలకలూరి వెంకటేశ్వర్లు (60) వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు హెచ్‌సి తెలిపారు. కేసును ఖమ్మం జీఆర్పీ ఎస్సై పి భాస్కర్‌రావు నమోదు చేయగా, తాను దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి తెలిపారు. శవాన్ని అన్నం సేవా ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు, సిబ్బంది మునుగోటి నర్సింహారావు, సహకారంతో మధిర ప్రభుత్వ ఆస్పత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

*కామేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :*

ఏకదాటిగా 2రోజుల పాటు కురిసిన అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి వచ్చిన మండల వ్యవసాయ అధికారుల సమక్షంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, ఆరుగాలం కష్టపడి మిర్చి, మొక్కజొన్న, మామిడి, పొద్దుతిరుగుడు సాగు చేసి పంట ఇంటికి వస్తుందన్న ఆశతో ఉన్న తరుణంలో 2రోజులుగా ఏకదాటిగా వర్షాలు కురవడం వలన పంటలు చేతికి రాక రైతులు లబోదిబోమని దుఖపడుతున్నారని మల్లిబాబు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాలలో ఆరబోసిన మిర్చి నీటి పాలైందని, ఈదురు గాలులు, వడగళ్ళ వల్ల మామిడి రాలిపోయిందని, మొక్కజొన్న నేలకు ఒరిగి విరిగిపోయిందని, ఆ విధంగా రైతులు భారీగా నష్టపోయారని, వారికి తక్షణమే ప్రభుత్వం ఎకరానికి రూ. 50వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామేపల్లిట మండల వ్యవసాయ అధికారి తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారి ముని, రైతులు ఉప్పయ్య, సురేష్, బిక్షం పాల్గొన్నారు.

## వ్యక్తిపై కోతులు దాడి తీవ్ర గాయాలు



*వైరా, మార్చి21,ప్రభాతవార్త:*

వైరా మండలంలోని నారపనేనిపల్లి గ్రామంలో కోతుల మూక భీభత్సం సృష్టించాయి. గ్రామానికి చెందిన రాచబండి లక్ష్మయ్యపై మంగళవారం ఉదయం గ్రామంలో నడిచి వెళుతుండగా ఒక్కసారిగా కోతులు ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ దాడిలో లక్ష్మయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. రెండు కాళ్ళ కండరాలు బయటపడేలా దాడి చేశాయి.

నడవలేని పరిస్థితిలో ఉన్నారు. స్థానికులు ఘటనా స్థలానికి చేరుకొని కోతులను వెంబడించడంతో లక్ష్మయ్యకు మరింత ప్రమాదం తప్పింది. తీవ్రంగా గాయపడిన లక్ష్మయ్యను ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. 8 నెలల క్రితమే 80 కోతులను పట్టించి అడవిలో విడిచిపెట్టారు. అయినప్పటికీ మరల కోతులు అధిక సంఖ్యలో గ్రామానికి తరలివచ్చి గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇళ్ళలో నుండి బయటకు రావాలంటే గ్రామస్థులు వణికిపోతున్నారు.

# బిజేపి కొద్ది మంది హిందువులకే మద్దతు

### తొమ్మిది ఏళ్ళలో బిజేపి ప్రభుత్వం సాధించింది ఏమిటి..?
### ఈడి, సిబిఐను ప్రతిపక్ష పార్టీలపై దాడులకు వాడుకోవడమే బిజేపి పని..
### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





*తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త*

దేశంలో అతి పెద్ద ప్రజాస్వామ్యిక లౌకిక రాజ్యాంగాన్ని కూడా మార్చేందుకు కేంద్రంలోని బిజేపి దాడులకు పాల్పడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లాలో ప్రారంభించిన జనచైతన్య యాత్ర మంగళవారం స్థానిక రింగ్ రోడ్డుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తమ్మినేని మాట్లాడుతూ బిజేపి అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే మసీద్‌లు, చర్చిలపై దాడులకు దిగుతూ లౌ జిహాది పేరుతో మైనార్టీలను హతమారుస్తుందని, చాందాస వాద విధానాలతో బిజేపి కొద్ది మంది హిందువుల క్షేమాన్ని కోరుకుంటుందని ధ్వజమెత్తారు. హిందువుల కోసమే బిజేపి పార్టీ ఉందని చెప్పుకునే నాయకులు బిసిల కోసం ఏమి చేశారని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో రాజ్యాంగ పదవిలో ఉన్న హోం మంత్రి అమిత్‌షా బిజేపి అభ్యర్థిని గెలిపిస్తే నెల రోజుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలుస్తానని చెప్పటం ఎంత వరకు సబబు అని, భవిష్యత్తులో రాష్ట్రంలో మునుగోడు ఫలితాలే వస్తాయని, బిజేపిను కూకటి వేళ్ళతో కూల్చినప్పుడే పేద ప్రజలు సంతోషంగా ఉంటారని గుర్తు చేశారు. ఈడి, సిబిఐలను ప్రతిపక్షాలపై దాడులకు వాడుకుంటున్నారని, ఆదాని, అంబానిలకు దేశ సంపదను కట్టబెట్టి, దివాళాకోరు విధానాలను అవలంబిస్తున్నారని తమ్మినేని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ప్రజలో ఓట్లతో అధికారంలోకి వచ్చాక 9 ఏళ్ళలో 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందాన 4 కోట్ల ఉద్యోగాలు ఊడగొట్టిందని విరుచుకుపడ్డారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు సిపిఎం, సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తాయని, అయితే పేద ప్రజలకు ఇబ్బంది కలిగించే విధానాలను టీఆర్ఎస్ చేపడితే ఒప్పుకునేది లేదని తమ్మినేని స్పష్టం చేశారు. 12 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలిస్తామని కేసీఆర్ హామి ఇచ్చారని, ఆ దిశలో కేసీఆర్ పట్టాలు పంపిణీ చేయాలని కోరారు.

**ఉపాధి పనులు నిర్వీర్యం చేయటం కోసం బిజేపి కుట్ర....**

పేద ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామి పథకాన్ని నిర్వీర్యం చేయటం కోసం బిజేపి కుట్ర చేస్తుందని, ఆదాని, అంబానీలను అపర కుభేరులుగా మారటానికి దోహదపడుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధ్వజమెత్తారు. తమ్మినేని చేపట్టిన యాత్రకు సండ్ర సంఘీబావం తెలిపి, సన్మానించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ భారతదేశంలో బిజేపి పాలిత రాష్ట్రాలో ఎక్కడా లేని విధంగా అన్ని కులాలకు కళ్యాణలక్ష్మి పథకం క్రింద లక్ష రూపాయలు, 2 వేలు పింఛన్ ఇచ్చిన ఘనత తెలంగాణకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వరరావు, తాతా భాస్కర్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఎరుపెక్కిన తల్లాడ రింగ్ రోడ్...**

జన చైతన్య యాత్రలో భాగంగా మంగళవారం రాత్రి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని చేపట్టిన యాత్ర తల్లాడకు చేరనుండటంతో సిపిఎం శ్రేణులు రింగ్ రోడ్డును ఎరుపెక్కించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మోటార్ సైకిళ్ళ ర్యాలీ రాగా, కళాకారుల ఆటపాటలు ప్రజలను ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా పోలీస్‌లు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను మళ్ళించారు.




# రామకోటి రామరాజు సేవలు అమోఘం

**-సీతారాముల పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించిన ఏఈఓ శ్రావణ్‌కుమార్**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణం కోసం గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనే అవకాశాన్ని సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజానికి ఇచ్చారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఆధ్వర్యంలో వాడవాడలా వేలాది మంది భక్తులు రామనామ స్మరణ చేస్తూ గోటితో వొడ్లను ఒలిచారు. 20కిలో పైగా గోటి తలంబ్రాలను సోమవారం భద్రాచల దేవస్థాన ఏఈఓ శ్రావణ్‌కుమార్‌కి దేవస్థానంలోనే తలంబ్రాలకు ప్రత్యేక పూజ జరిపి రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచల దేవస్థాన ఏఈఓ



శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. గత 25 సంవత్సరల రామకోటి రామరాజు కృషి పట్టుదల అమోఘం అన్నారు. వేలాది భక్తులచే రామనామం లిఖింప జేయడమే కాకుండా కోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం చుట్టి అద్భుతంగా నిర్వహించిన రామకోటి రామరాజుకు సీతారాముల పట్టువస్త్రాలను అందజేసి ఘనంగా సన్మానించి



ఎన్నో కష్టాలను అనుభవిస్తున్న లెక్క చేయకుండా రాముని కోసమే తన జీవితాన్ని దారపోశాడని కొనియాడారు. ఈ భక్తుని కోసం భద్రాచల దేవస్థాన తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సూరింటెండెంట్ శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, గజ్వేల్‌కు చెందిన అర్చకులు నక్క ప్రదీప్ శాస్త్రి పాల్గొన్నారు.

## అందరికి ఉగాది శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం, ప్రభాతవార్త :

ఆదివాసీ గిరిజన మండలాలలోని గిరిజన గ్రామాలలో ఇతర కార్యాలయాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, గిరిజన సంక్షేమ ఆశ్రమ, గిరిజన గురుకులాలలో పనిచేస్తున్న హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాల్, మహిళా ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, గిరిజన విద్యార్థులకు తెలుగు సంవత్సరాది ఉగాది శుభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించాలని, సుఖశాంతులు కలగాలని, ఉగాది రోజు షడ్రుచులచే మిలితం చేసిన ఉగాడి పచ్చడిని అందరూ సేవించి, ఎటువంటి వ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని, ముఖ్యంగా గిరిజన విద్యార్థులు వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకొని, గురువుల పట్ల భక్తి భావంతో ఉండి, చక్కగా చదువుకొని వారి యొక్క తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదవ తరగతిలో మంచి మార్కులతో పాస్ అవ్వాలని దీవిస్తూ మరి ఒకసారి ఉగాది పండుగ శుభాకంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## క్యాన్సర్ బాధితుడికి రూ.10వేల ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మొరంపల్లి గ్రామానికి చెందిన బాదం భాస్కర్‌రెడ్డి అనే 60 సంవత్సరాల వృద్ధుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. వృద్ధుడు కావడంతో ఈ వయస్సు ఆపరేషన్ చేయడం కుదరదని తాత్కాలిక మందులు మాత్రమే వాడాలని వైద్యులు సూచించారు. దీంతో రెక్కాడితే కానీ డొక్కాడని భాస్కర్‌రెడ్డికి తీవ్రంగా ఆర్థిక ఇబ్బంది రావడంతో ఈ విషయం తెలుసుకున్న నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం ట్రస్ట్ ఛైర్మన్ బత్తుల రామకొండారెడ్డి చేతులమీదుగా రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, సెక్రటరి ఐ.వీ.రాజేష్, సభ్యులు సంకా సురేష్, పేరం రామిరెడ్డి, జింకల రాంగోపాల్‌రెడ్డి, ఆవుల నాగార్జున పాల్గొన్నారు.

## సీతమ్మసాగర్ ప్రాజెక్టు సర్వేను అడ్డుకున్న రైతులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూ సేకరణ నిమిత్తం మూడవ సర్వే చేస్తున్న సిబ్బందిని స్థానిక రైతులు మంగళవారం అడ్డుకున్నారు. దుమ్ముగూడెం, చర్ల మండలాల సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు, పలువురు రైతులు, మండల పరిధిలోని ఎల్.ఎన్.రావుపేట రెవెన్యూ గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న సిబ్బందిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొమరం దామోదర్‌రావు మాట్లాడుతూ .. స్థానిక రైతాంగానికి కనీస సమాచారం లేకుండా హద్దులు, జెండాలు పాతి సర్వే చేస్తున్నారని, ఇది చాలా అన్యాయమని ఆయన అన్నారు. రైతులు తమ భూములను కోల్పోతుంటే కనీస సమాచారం కూడా ఇవ్వకుండా మూడవ సర్వే చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టు యొక్క డీపీఆర్‌ను రైతులకు చూపించాలని, రైతులకు పూర్తి నష్టపరిహారం అందించిన తరువాతే పనులు ప్రారంభించాలని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు తుష్టి కామరాజు, పొడియం జానకిరావు, తెల్లం శ్రీనివాసు, పూనెం వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్రపరిశీలకులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



మండల పరిధిలోని ఎంపీ బంజర పీహెచ్‌సీ నందు పీహెచ్‌సీ వైద్యాధికారి డా.స్పందన ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ప్రత్యేక శిభిరాను మంగళవారం రాష్ట్ర ప్రత్యేక పరిశీలకులు ఎం.సైదులు, పీవో - ఎన్‌సీడీ డాక్టర్ మణికంఠరెడ్డి క్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు జరుగుతున్న తీరును, క్యాంపు రిజిస్ట్రేషన్, టెస్టులు, డాక్టర్ చెకప్, ఆన్‌లైన్, అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకుని పరిశీలించారు. అనంతరం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా.మణికంఠారెడ్డి, ఏఎంవో గొంది వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్‌వీబీడీసీపీ కన్సల్టెంట్ పీ.కృష్ణయ్య, హెచ్‌ఈవో బీ.రవి, హెచ్‌ఎస్ మూర్తి, హెచ్‌వీ సడాల దేవీ, తదితరులు పాల్గొన్నారు.

## మిర్చిరైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-కాంగ్రెస్ నాయకులు రమణారెడ్డి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇటీవల దుమ్ముగూడెం మండలంలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన మిర్చిరైతులను ప్రభుత్వం ఆదుకోవాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామసమీపంలో ఇటీవల వర్షానికి తడిసిన మిర్చి రైతులను మంగళవారం ఆయన పరామర్శించిన తడిసిపోయిన మిర్చిని పరిశీలించి ఆయన మాట్లాడుతూ .. అకాల వర్షాల వల్ల మిర్చితో పాటు మరికొన్ని పంటలు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న పంటలు ప్రభుత్వం కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం సర్వే నిర్వహించి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు కష్టబడి ఆరుగాలం పండించిన పంటలు చేతికి అంది వచ్చిన సమయంలో ప్రకృతి రూపంలో దెబ్బతీసిందని, దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాలికలకు న్యూట్రిషన్ కిట్లు అందజేత

**-దుమ్ముగూడెం కస్తూర్బా పాఠశాలలో ప్రారంభమైన పథకం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలలో మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆర్లగూడెం ఆయుర్వేదం వైద్యురాలు డా.ఉషారాణి, మొరంపల్లిబంజర్ వైద్యురాలు డా.జయ పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ కిట్‌లలో బ్రాహ్మిగ్రాన్యూల్స్ 2 ప్యాకెట్లు, 1 రాగిలడ్డూలు ఉన్నాయని, బాలికలు ఇవి వాడడం వల్ల మెదడు పనితీరును మెరుగుపరచడంతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతుందని, తద్వారా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందని విద్యార్థులకు వివరించారు. ఆయుష్ శాఖ కమీషనర్ హైద్రాబాద్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ ఆదేశాల మేరకు ఈ కిట్‌లు బాలికలకు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కిట్‌లు వల్ల 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బాగా ఉపకరిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎం.రాజేష్, కార్యదర్శి సందీప్, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ శోభారాణి, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

సారపాక, ప్రభాతవార్త ::

ఇటీవల సారపాక గోదావరి బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ వాసి బౌల్ సింగ్ కుటుంబానికి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు బియ్యం, నిత్యవసర వస్తువులు, బట్టలు, ఆర్థిక సహాయంఅందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ సహాయకులు దుగ్గిరాల విజయలక్ష్మి, సీనియర్ సహాకాయకులు, గొడపర్తి రఘు, మండల పంచాయతీ అధికారి సునీల్‌కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు. 25 కేజీల బియ్యం దానంగా ఇచ్చి ఇటువంటి కార్యక్రమాలకు ప్రోత్సాహన్ని ఇచ్చిన విక్రమ్ సూపర్ మార్కెట్ భద్రాచలం విక్రమ్‌కి మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.






# వర్తక వ్యాపార సముదాయాలలో జీఎస్టీ అధికారుల తనిఖీలు

**జీఎస్టీపై అవగాహన కోసమేనన్న సెంట్రల్ అసిస్టెంట్ కమిషనర్ రాజారత్నాకర్**

*మధిర మార్చి 21, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలో మంగళవారం వర్తక వ్యాపార సముదాయాల్లో జీఎస్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి వ్యాపారుల్లో గుబులు రేకెత్తించాయి. మధిర పట్టణ కేంద్రంలో జీరో వ్యాపారం నడుస్తోందని ప్రభుత్వం ఆదాయానికి గండి కొట్టే విధంగా వర్తక వ్యాఆపర వర్గాలు వ్యవహరిస్తున్నాయని, పలుమార్లు ఫిర్యాదులు అందిన క్రమంలో ప్రత్యేకించి మీడియా



కథనాలకు అనుగుణంగా జీఎస్టీ యంత్రాంగం ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో వ్యాపారాలు కొంత ఆందోళనకు గురయ్యారు. అయితే జీఎస్టీ చెల్లింపుల విషయంలో సాధారణ తనిఖీలలో భాగంగా తాము మధిరలో పర్యటించడం జరిగిందని అధికారి రత్నాకర్ తెలిపారు. ప్రస్తుతం తాము పరిశీలించిన రికార్డులు ఇతర అంశాలను నేపథ్యంలో పారదర్శకంగా పూర్తిస్థాయి నివేదికలతో కూడిన రికార్డుల నిర్వహణపై సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీల ప్రక్రియ నిరంతరంగా జరుగుతుంటాయని ఆయన తెలిపారు. జీఎసీట్ట విభాగం ఇన్స్పెక్టర్ రణధీర్, వినాయక్, హేమంత్, సిబ్బంది ఈ తనిఖీలలో పాల్గొన్నారు.

# 25న మంత్రి పువ్వాడ పర్యటనను విజయవంతం చేయాలి

**అభివృద్ధి పనులకు పరిశీలించిన జడ్పీ చైర్మన్ లింగాల**

*మధిర, మార్చి 21, ప్రభాతవార్త :*

మధిర పట్టనంలో ఈ నెల 25న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా మంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా మధిర పట్టణంలో నూనతంగా నిర్మించిన ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను సమీకృత మార్కెట్ భవనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత మధిర, కమిషనర్ అంబటి రమాదేవి, పోలీస్ సీఐ వడ్డేపల్లి మురళి, కౌన్సిలర్ మల్లాది వాసుతో పాటు పలువురు కౌన్సిలర్లు బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్, కనుమూరి వెంకటేశ్వరరావు తదితరులతో మంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన



మాట్లాడుతూ... మధిర మున్సిపాలిటీలో రూ. కోట్లతో చేపట్టిన అభివృద్ధి పథకాలను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడంతో పాటు కొత్తగా చేపట్టనున్న పట్టణంలోని ప్రధాన రహదారిలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు రోడ్డు విస్తరణసెంట్రల్ లైటింగ్ పనులకు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భఊామి పూజలు చేయనున్నారని తెలిపారు. మధిర మున్సిపాలిటీకి అభివృద్ధి కోసం సీఎం హామీ మేరకు విడుదలైన రూ. 30కోట్లతో పట్టణ సుందరీకరణ, వార్డులలో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రికి ఆత్కూరు రింగ్ రోడ్డు వద్ద స్వాగతం పలికి అక్కడి నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో బ్యాంక్ బండ్ ప్రారంబోత్సవానికి అనంతరం సమీకృత మార్కెట్ భవనం ప్రారంబోత్సవానికి హాజరౌతారని తెలిపారు. అక్కడి నుండి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సెంట్రల్ రైటింగ్ రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ చేసిన అనంతరం సాయంత్ర 5గంటలకు టీవీఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న బహిరంగ సభలో మంత్రితో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని లింగాల తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు ఖమ్మం ఎంపీ లోక్‌సభలో టీఆర్ఎస్ పార్టీ నేత నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, సీడ్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారని, వీరి పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి కార్యక్రమం విజయవంతమయ్యేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని లింగాల కమల్‌రాజు కోరారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 500కి గ్యాస్ సిలిండర్

*మధిర, మార్చి 21, ప్రభాతవార్త :*

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతు అధికారం చేపట్టనున్నదని తమ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో పాటు రైతు మహిళ నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మంగళవారం తెలిపారు. మండల పరిధిలోని బయ్యారం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కమతం రమేష్ ఆధ్వర్యంలో మండల నాయకులు హాథ్ సే హాథ్ జోడో యాత్రను నిర్వహించారు. గ్రామంలో ప్రజలతో మమేకమై ప్రతి గడప గడపకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రచార కరపత్రాలను పంపిణీ చేస్తూ పార్టీ నిర్ణయించిన భవిష్యత్ తెలంగాణ మ్యానిఫెస్టోను ప్రచారం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి



అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, రైతు రుణమాఫీ చేస్తామని కోసం చేశారన్నారు. అనంతరం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వ అక్రమాలతో నోటిఫికేషన్లు రద్దు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇకపై మోసపోద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి రూ. 5లక్షలు ఆర్థిక సహాయం, రైతు పంటలు గిట్టుబాటు ధర, రైతుకు పెట్టుబడికి ఎకరాకు రూ. 15,000లు ఆర్థిక సహాయం, కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాగానే రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిలకబత్తిని జయరాజు, బయ్యారం గ్రామ సర్పంచ్ గొర్రెముచ్చు ప్రకాషమ్మ, మండల నాయకులు అద్దంకి రవికుమార్, చిలువేరు బుచ్చిరామయ్య, బిట్రా ఉద్దండయ్య, పగిడిపల్లి డేవిడ్, సంపసాల రామకృష్ణ, మైలవరపు చక్రి, జమీల్ పాసా, బయ్యారం గ్రామ కాంగ్రెస్ నాయకులు చిలకబత్తిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలను పరిశీలించిన అదనపు కలెక్టర్

*బోనకల్, మార్చి 21, ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీపురం, గార్లపాడు, రామాపురం గ్రామాలలో ఈదురుగాలులు, అకాలవర్షం వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికాఇర ఎమ్ విజయనిర్మల, తహశీల్దార్ ఎస్ శ్వేత, మండల వ్యవసాయ అధికారి ఏ శరత్‌బాబు, గిర్దావర్ జి సత్యనారాయణ, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వేమూరి ప్రసాద్, వ్యవసాయ విస్తరణాధికారి బి శ్రీకాంత్, సర్పంచులు గోవిందాపురం (ఎల్) వి బాబు, ఉప సర్పంచ్ లక్ష్మీపురం జి ఉమ, గ్రామ రైతు బందు సమితి అధ్యక్షులు కేతినేని సత్యనారాయణ గార్లపాడు, వెనిగెళ్ళ మురళి లక్ష్మీపురం, గార్లపాడు ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణా పక్షోత్సవాలు

*బోనకల్, మార్చి 21, ప్రభాతవార్త :*



మండలంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పోషణా పక్వాడ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏసీడీపీవో కమలప్రియ మాట్లాడుతూ.... మిల్లెట్ మీల్స్ (చిరుదాన్యాల)పై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలను గర్బిణీలు, పిల్లలకు అందించడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్బిణీలలో రక్తహీనతను నివారించవచ్చని పిల్లలలో పోషణా శక్తిని పెంపొందించవచ్చన్నారు. చిరుదాన్యాలతో పంటలు తయారీపై అవగాహన కల్పించారు. అనంతరం లబ్దిదారులతో పోషణా ప్రతిజ్ఞన చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్లు రాణి, రజయలక్ష్మీ, విజయ, రమాదేవి, నిర్మల, శైలజ, పద్మ, అనిత పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



*మధిర, మార్చి 21, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మాటూరుపేట గ్రామానికి చెందిన లబ్దిదారులకు రూ. 50వేలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీఆర్ఎస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు సిఫార్సుతో మంజూరైన చెక్కులను లబ్దిదారులైన కొర్లగంటి తిరుపతమ్మకు రూ. 34వేలు, పసుపులేటి వరలక్ష్మీ రూ. 14వేల చెక్కులను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తోట రామారావు, గడ్డం కోటేశ్వరరావు, ముదిగొండ వెంకటనర్సయ్య, మందడపు రమేష్, తొట విష్ణు, చెరుకుపల్లి పాపారావు, దురశాల వెంకటేశ్వరరావు, తాటికొండ కమలాకర్, దనిశెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో కంటి వెలుగు శిబిరం



*మధిర, మార్చి 21, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలోని 15వ వార్డులో వార్డు కౌన్సిలర్ కోనా దనికుమార్ ఆధ్వర్యంలో రామాలయం పుల్లఖండం కళ్యాణ మండపంలో కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా॥ ప్రశాంత్, ఆప్తోమెట్రిషన్ తిరుమలరావు, వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్ గుర్రం శ్రీను, ఎఎన్ఎం లక్ష్మీ, విజయకుమారి, వార్డు అధ్యక్షులు మాగం ప్రసాద్, వేచ్చా వెంకటరంగారావు, ఆశాలు, మెప్మా ఆర్పీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



*బోనకల్, మార్చి 21, ప్రభాతవార్త :*

మాజీ శాసనమండలి సభ్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శ్రీ షిర్డీ సాయిబాబా, శ్రీ నవదుర్గా మాత మందిరంలో వైరా నియోజకవర్గ నాయకులు, రాష ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాంతి నిలయంలోని మానసిక వికలాంగులైన బాలబాలికలకు పండ్లను తిను పదార్ధాలను అందజేశారు. శాంతి నిలయం నిర్వాహకురాలు ప్రముఖ సేవామూర్తి అల్పి సిస్టర్‌తో మాట్లాడుతూ క్రిస్టియన్ మిషన్‌నరీస్ పట్ల నరేంద్రమోడీకి వివక్షత లేదని, ఎన్నో సేవా సంస్థలకు చేయూతనిస్తూ చేదోడు వాదోడుగా నిలుస్తున్నారని శాంతి నిలయానికి కూడా బాసటగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వీరపనేని అప్పారావు, జంపాల రవి, తాళ్ళూరి సురేష్, కాలసాని పరుశురాం, మరీదు పరశురాముడు, యువ కులు భూక్యా రమేస్‌నాయక్, భూక్యా సైదులు, బాదావత్ సూర్యనాయక్, గుగులోత్ దుర్గప్రసాద్, గుగులోత్ ధనుష్‌నాయక్ పాల్గొన్నారు.




# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటల పరిశీలన



ములకలపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త : తుపాను కారణంగా మూడు రోజుల పాటు మండలంలో అకాలంగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయశాఖ ఏఈవో రమేష్, ప్రజాప్రతినిధులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని రాచన్నపేట, రాచన్నగూడెం, జిన్నెలగూడెం, పాత జిన్నెలగూడెం, మోటుగూడెం గ్రామాల్లో పంట నష్టం అంచనా వేసేందుకు ఏఈవో రమేష్ రావడంతో ఆయనతో పాటు పాతగంగారం ఎంపీటీసీ మడకం విజయ, రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతిలు క్షేత్రస్థాయి పర్యటన చేసి నివేదికను తయారుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా రాచన్నగూడెం పంచాయతీలో గిరిజన రైతులకు సంబంధించి 300 ఎకరాల జీడిమామిడి, 4 ఎకరాల మొక్కజొన్న, 10 ఎకరాల అరటిపంటకు తీరని నష్టం కలిగిందని అధికారుల అంచనాలో తేలిందన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకుని ఎకరానికి రూ.30వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## క్రీడా పాఠశాలలో ఎంపికలకు తుది ప్రక్రియ పూర్తి



పాల్వంచ, మార్చి 21 - (ప్రభాతవార్త): ఐటీడీఏ పీవో గౌతమ్ ఆదేశాల మేరకు ఈ నెల 20, 21 తేదీల్లో మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎంపికలు తుది ప్రక్రియ మంగళవారంతో ముగిశాయి. గత రెండు రోజులుగా కిన్నెరసాని క్రీడా మైదానంలో ఈ ఎంపికలు జరిగాయి. భద్రాద్రి జిల్లాకు చెందిన వారికి 20వ తేదీన, ఖమనమం జిల్లాకు చెందిన వారికి 21వ తేదీన ఎంపికలు చేశారు. గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో ఈ తుది ఎంపికలు జరిగాయి. కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు దగ్గరుండి ఎంపికలు నిర్వహించారు. ఐటీడీఏ క్రీడల అధికారి వీరు నాయక్ పర్యవేక్షణలో ఈ ఎంపికలు చేశారు.

## ఈ నెల 24న పంచాయతీలకు ప్రశంసా పత్రాలు

చుంచుపల్లి, మార్చి 21 - (ప్రభాతవార్త): నేషనల్ పంచాయతీ అవార్డ్స్ కోసం తొమ్మిది థీమ్‌లలో పోటీ పడి చుంచుపల్లి మండలంలోని 18 పంచాయతీల్లో సుమారు 13 పంచాయతీలకు భారత ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆన్‌లైన్ చేయబడి 75 మార్కులకు పైబడి స్కోర్ చేసిన పంచయాతీలకు ప్రశంసా పత్రాలు వచ్చాయని ఎంపీడీవో రమేష్ తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి ద్వారా మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరాయని, వీటిని 24వ తేదీన శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఎంపీడీవో కార్యాలయం మీటింగ్‌లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ



కొత్తగూడెం, మార్చి 21 - (ప్రభాతవార్త): కార్పోరేట్ ఏరియాలో వార్షిక భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఒప్పంద కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. చిన్నపాటి నిర్లక్ష్యం సైతం ఒక్కోసారి సమస్యగా మారుతుందని అన్నారు. సింగరేణి సంస్థలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. సివిల్ జీఎం రమేష్‌బాబు, ఎస్ఈ సివిల్ రవికుమార్, ఒప్పంద కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది పండుగ శుభాకాంక్షలు

కొత్తగూడెం, మార్చి 21 - (ప్రభాతవార్త): జిల్లా కలెక్టరన అనుదీప్ జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి పండుగలన్నీ చాలా అద్భుతంగా ఉంటాయని, వాటిలో ఉగాది పండుగ ఎంతో గొప్ప పండుగని అన్నారు. ఉగాది పండుగ రోజున షడ్రుచులు తో తయారు చేసిన ఉగాది పచ్చడిని ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారని అన్నారు. మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలు, సుఖాలు, ఆనందాలు బాధలన్నింటికీ ఈ పచ్చడి ప్రతీక అని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో కుటుంబ సమేతంగా సంబురాలు జరుపుకోవాలని అన్నారు.

## వనమా కాలనీ సమస్యలు తీరేది ఎన్నడూ

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

పాల్వంచ, మార్చి 21 - (ప్రభాతవార్త):



పాల్వంచ పట్టణ పరిధిలోని వనమా కాలనీలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి వనమా కాలనీని సందర్శించారు. ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని, కాలనీ వాసులు వాపోయారు. వనమా కాలనీలో కనీసం రహదారులు, మంచినీరు వీధి దీపాలు లాంటి సౌకర్యాలు కంటికి కూడా కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు తాను అపర భగీరథుడిని అని ఎమ్మెల్యే వనమా బీరాలు పలకడం సరికాదని, అభివృద్ధిని చేసి చూపించాలని, దమ్ముంటే వనమా కాలనీ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీలోకి పెద్ద ఎత్తున మహిళలు చేరారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, మాలోత్ భానుమతి, మంజు, శ్రీదేవి, శకుంతల, ప్రమీల, నిర్మల పాల్గొన్నారు.

## సోయం గంగులుగూడెంలో అత్యవసర పీసా గ్రామసభకు నోటీసులు విడుదల

ములకలపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త : మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ సోయం గంగులగూడెంలో కమిటీ సభ్యులు మంగళవారం అత్యవసర పీసా గ్రామసభ నిర్వహించి గ్రామసభ నోటీసులు విడుదల చేశారు. ఈనెల 24న జరగబోయే గ్రామసభకు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి వివరాలతో గ్రామసభలో హాజరుకావాలని, ఇదివరకే అందరికీ సమాచారం నోటీసు రూపంలో అందించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. మూడు అజెండా అంశాలతో సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, పూసుగూడెం రెవెన్యూలో సర్వేనెంబర్ 241, 229లో భూ అన్యాక్రాంతం, రికార్డుల తారుమారు, అక్రమ భూ బదలాయింపు, 241లో నిర్వాసిస్తులైన ఆదివాసీలపై పెట్టిన వివిధ అక్రమ కేసుల సమగ్ర సమాచారం, 241 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న ఆదివాసీల ఇంటి స్థలం కేటాయింపు తదితర వాటిపై గ్రామసభలో చర్చించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలను పటిష్టంగా అమలుచేసి ఆదివాసీల అభివృద్ధికి పాటుపడాలన్నారు. పిసా కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్**



ములకలపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త : గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ములకలపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అకాల వర్షాల వల్ల రైతులు మిర్చి, జీడిమామిడి, మొక్కజొన్న, పొగాకు, వేరుశెనగ, పెసర పంటలను నష్టపోవడంతో పాటు ప్రజల ఇళ్ల కొన్ని చోట్ల దెబ్బతిన్నాయన్నారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం అందించాలని, అలాగే ఇళ్లు దెబ్బతిన్న వారిని గుర్తించి వారికి పరిహారం అందించాలన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు నష్టపోవడంతో రైతులు దిగాలుగా ఉన్నారని, భారీగా నష్టపోయారని వారిని ఆదుకోవాలన్నారు.

## అందరికీ శుభం కలగాలి : ఉస్మాన్‌ఖాన్



ములకలపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త : కులమత వర్గ ప్రాంతీయ భేదభావాలకు అతీతంగా మనుషులంతా సుఖసంతోషాలతో శాంతి సామరస్యాలతో సోదరభావంతో కలిసి మెలసి సహజీవనం చేయాలని ప్రముఖ రచయిత ఎండీ.ఉస్మాన్‌ఖాన్ మంగళవారం అన్నారు. గడిచిన కాలం నుంచి గుణపాఠం నేర్చుకుని భవిష్యత్తను బంగారుమయం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని, ఎన్నో ఆశలు, ఆశయాలతో శుభకృత్‌లోకి ప్రవేశించినవారు వాటిని ఏ మేరకు సాకారం చేసుకున్నారో కాలమైతే తనకేమీ సంబధమేమీ లేనట్లు అప్రహతంగా సాగిపోయిందన్నారు. ఈ కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, ప్రేమ, సహనం, పరోపకారం, సోదరభావం, సౌభ్రాతృత్వం పరిఢవిల్లాలని, ఎల్లెడలా శాంతినెలకొనాలని, దేశం ప్రగతి పథంలో పురోగమించాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ ఆయన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా శిశుమందిర్ 21 వార్షికోత్సవం



ములకలపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త : ములకలపల్లిలోని శిశుమందిర్ పాఠశాలలో 21వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ సున్నం నాగమణి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకుని గుర్తింపు తీసుకురావాలని, పాఠశాల యాజమాన్యం 21వ వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, శెనగపాటి రవి, పద్దం బుజ్జి, శెనగపాటి సీతారాములు, పువ్వాళ్ల శ్రీనివాసరావు, డాక్టర్ రాజు, గొడ్ల రాజు, సన్నీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీని సాగనంపుదాం

**- మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవాలి**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



పాల్వంచ, మార్చి 21 - ప్రభాతవార్త: జాతి సంపదను దోచిపెడుతూ కారోనపరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్‌ను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. పాల్వంచ మండలం జగన్నాథపురంలో మంగళవారం ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ... ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న రైల్వే, ఎల్‌బీసీ, బ్యాంకులు, బొగ్గు గనులు, విమానయానం లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టి దేశాన్ని దివాలా అంచుకు చేర్చారని, కారోనపరేట్ల జపం వల్లిస్తూ ప్రజలను, దదేశాన్ని అదోగతి పాలు చేస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేశాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బంగడుపుకుంటోందని విమర్శించారు. లౌకిక, ఆర్థిక, సామాజిక రాజ్యాంగ విధ్వంసానికి కేంద్రం పూనుకుందని అన్నారు. గడిచిన ఎనిమిదేళ్ల కాలంలో దేశంలో పాషిస్టు తరహా నిర్బంధాలు హెచ్చుమీరాయని అన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ వాటిపై ఉక్కుపాదం మోపుతోందని, ఇలాంటి మోడీ ప్రభుత్వాన్ని తరిమికొడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.అయోధ్య, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మిరానయల రంగయ్య, గుత్తుల సత్యనారాయణ, సారయ్య, కల్లూరి వెంకటేశ్వర్లు, సరెడ్డి పుల్లారెడినడ, మున్నా, లక్ష్మీకుమారి, ఏపూరి బ్రహ్మం, కమటం వెంకటేశ్వర్లు, సలీం పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే వనమాను సన్మానించిన డ్వాక్రా మహిళలు

చుంచుపల్లి, మార్చి 21 - ప్రభాతవార్త:



మండలంలోని గౌతంపూర్ పంచాయతీ ప్రగతి గ్రామ సమాఖ్య వీవోఏ పద్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును సన్మానించారు. పాత పాల్వంచలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రగతి గ్రామ సమాఖ్య మౌనిక, మహిళల కోసం కమ్యూనిటీ హాల్ సింగరేణి ద్వారా ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమ, యశోద, పరీదా, లావణ్య, ఉమా, స్వర్ణరేఖ, సుందరపాయమ్మ, షాహిన రాఘవమ్మలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులకు అవగాహన

చుంచుపల్లి, మార్చి 21 - ప్రభాతవార్త:



మండలంలోని రుద్రంపూర్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవో మాంకాల నరేందర్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అండ్ ప్రికాషనరీ మేజర్స్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషనల్ స్పీకర్ జవ్వాది వెంకటేశ్వరబాబు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగముని నాయక్ మాట్లాడుతూ... పిల్లలు రోడ్లపై వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పెనగడపలో ఉచిత మెడికల్ క్యాంపు

కొత్తగూడెం, మార్చి 21 - ప్రభాతవార్త:



సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాజీఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు ఏరియాలోని పెనగడప గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు మంగళవారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. చక్కెర వ్యాధి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించారు. జీకేవోసీ పీవో శ్రీరమేష్, ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని ప్రారంభించారు. మొత్తం 81 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. అధికారులు సత్యనారాయణ, శ్రవణ్‌కుమార్, పిట్ సెక్రటరీ నాగరాజు, సర్పంచ్ కళావతిలు పాల్గొన్నారు.

## ఆయుష్ న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

జూలూరుపాడు, మార్చి 21 - ప్రభాతవార్త:



మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు ఆయుష్ శాఖ ఆర్‌డీడీ ఆదేశాల మేరకు డాక్టర్ రాజేందర్‌రావు చేతుల మీదుగా న్యూట్రిషన్ కిట్లను అందించారు. పదో తరగతి విద్యార్థినులకు రాగి లడ్డూలు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మజా, సిబ్బంది, యునాని డాక్టర్ రాజేందర్‌రావులు పాల్గొన్నారు.

## మసీదుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

కొత్తగూడెం, మార్చి 21 - ప్రభాతవార్త:



ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లాలో గత మసీదులకు మౌలిక సదుపాయలు కల్పించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా మంగళవారం మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావును కోరారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు మున్సిపాలిటీ, 23 మండల పరిధిలో మొతనతం సుమారు 180 మసీదులున్నాయని, ఈ మాసంలో ప్రార్థనలకు, ఇఫ్తార్‌లకు తారావీ, ప్రత్యేక ప్రార్ధనలు చేయడానికి అధిక సంఖ్యలో ముస్లీంలు పాల్గొంటారని అన్నారు. మసీదులకు మంచినీటి సదుపాయం, పారిశుధ్యం వీది దీపాలు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞపినత చేశారు. అదే విధంగా మండల పరిధిలోని, మున్సిపాలిటీ పరిధిలోని మసీదులకు ప్రతీ రోజూ పారిశుధ్యం, విదునయత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేసే విధంగా మండలాల్లో గల మసీదులకుఎంపీడీవోల ద్వారా మున్సిపాలిటీ పరిధిలోని మసీదులకు మున్సిపాలిటీ నిధులతో చిన్న చిన్న మరమ్మతులు చేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ ఖాన్, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## కోనోకార్పస్ మొక్కలు తొలగించాలి: రమేష్ రాథోడ్

లక్ష్మీదేవిపల్లి, మార్చి 21 - ప్రభాతవార్త: కోనోకార్పస్ మొక్కలు తొలగించాలని జిల్లా అటవీ అధికారి రంజిత్ నాయక్‌ను గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షుడు రమేష్‌రాథోడ్ కోరారు. మంగళవారం వనవిహార్‌లో ఆయనను కలిసి వినతి పత్రాన్ని అందించారు. కోనోకార్పస్ మొక్కలు తొలగింపు కోసం చర్యలు చేపట్టాలని, ఈ మొక్కల పూల నుంచి విడుదలయ్యే పుప్పొడి వల్ల అలర్జీ, శ్వాసకో, ఆస్తమా సమస్యలు వస్తాయని చాలా అధ్యయనాలు చెప్తున్నాయని అన్నారు. వాటి మూలాల వేర్లు కూడా తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని, వాటి వేర్లు భూమిలోకి లోతుగా వెళ్లి అనేక కమ్యూనికేషన్ కేబుల్స్, చాలా డ్రైనేజీ లైన్లు, మంచినీటి వ్యవస్తలను నాశనం చేస్తున్నాయని, పక్షులు కూడా వాటి వల్ల ఈ ప్రమాదకర ఎడారి మొక్కను చట్ట పరిధిలో జిల్లా వ్యాప్తంగా తొలగింపునకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, పుస్పాల వెంకటకృష్ణ, మురళి, బానోత్ వేణు తదితరులు పాల్గొన్నారు.



## ఛండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఇల్లెందు రూరల్, మార్చి 21 - ప్రభాతవార్త: మండలంలోని స్వర్ణపురం గ్రామంలో పెద్దమ్మగుడి వద్ద జరిగిన ఛండీయాగంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ దంపతులు పాల్గొన్నారు. అకాల వర్షాల కారణంగా ఎంతో మంది రైతులు పంట నష్టాన్ని గురవుతున్నారని, ఈ విధ్వంస విపత్తుల నుంచి రైతుల్ని కాపాఆడాలని ఎమ్మెల్యే హరిప్రియ చండీయాగానికి పూనుకున్నారు. ఈ కార్యక్రమంలో మామిడి గుండాల సర్పంచ్ కృష్ణ, స్వర్ణబాక శోభన్‌బాబు, యుగంధర్, కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రోడ్డు పనులకు పంచాయతీ ట్రాక్టర్లు

**- కాంట్రాక్టర్‌కు హెల్ప్ చేస్తున్న ప్రజాప్రతినిధి**

**- ఎలాంటి అనుమతులు లేకుండానే ట్రాక్టర్ల దుర్వినియోగం**

**- లోతువాగు పంచాయతీ నుంచి కూడా ట్యాంకర్‌ను తెప్పించిన వైనం**

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 21 - ప్రభాతవార్త:*






పంచాయతీలో జరిగే అభివృద్ధి పనులు, పంచాయతీ కార్యక్రమాలకు అయితే వినియోగించాల్సిన పంచాయతీ ట్రాక్టర్లు, ట్యాంకర్లను ఇప్పుడు కాంట్రాక్టర్ ఏకంగా తన పనులకు సైతం వాడుకుంటున్నాడు. ఎందుకంటే మండలంలోని అనిశెట్టిపల్లి పంచాయతీలో బుధవారం నుంచి రూ.20 లక్షల వ్యయంతో రోడ్డు పనులుచేపట్టనున్నారు. అయితే సదరు కాంట్రాక్టర్ తానే స్వయంగా నీటి వసతిని ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా పంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్‌ను వినియోగించుకోవాలని అనుకున్నాడు. అయితే ఒక్క ట్యాంకర్‌తో నీరు సరిపోదని భావించి పక్క పంచాయతీ అయిన లోతువాగు పంచాయతీ నుంచి కూడా ట్యాంకర్‌ను తెప్పించారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండానే ట్యాంకర్లను తెప్పించి నింపించుకొని రోడ్డు పనులను వాడనున్నారు. అయితే పంచాయతీ చెందిన ట్రాక్టర్లను ఎలా వాడతారని, వాటిని అనుమతులు లేకుండా ఎలా వినియోగిస్తారంటూ పంచాయతీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- పంచాయతీ పనులకే వాడుతున్నాం : రాజేందర్, అనిశెట్టిపల్లి పంచాయతీ కార్యదర్శి**

అవసరం లేదు. కాంట్రాక్టర్ పెట్టుకుంటాడు అని చెప్పాను. కాంట్రాక్టర్ ట్యాంకర్‌కు డబ్బులు పే చేస్తారని సర్పంచ్ చెప్పారు. అయినా వద్దు అని చెప్పాం. రోడ్డు పనులకు అయితే కాంట్రాక్టర్ తెచ్చుకోక తప్పుదు. పంచాయతీ నుంచి ఎలాంటి ట్యాంకర్ కానీ, ట్రాక్టర్ కానీ పెట్టడం కుదరదు. పంచాయతీకి సంబంధించిన పనులకే వాడుకోవాలి తప్ప ఇలాంటి పనులను వాడవద్దని సర్పంచ్‌కి ఖరాఖండిగా చెప్పాం. వర్షాలకు ముందు రోడ్ల వెంట ఉన్న మొక్కలు ఎండి పోతున్నాయని లోతువాగు పంచాయతీ ట్యాంకర్‌ను తెప్పించాం. కానీ దాన్ని తిరిగి పంపలేదు. అది ఇక్కడే ఉండిపోయింది. అయితే ఈ పనులకు వాడతారని తెలిసినప్పుడు వెంటనే తిరిగి పంపించేశాం.

**- లోతువాగు పంచాయతీ కార్యదర్శి వివరణ**

అనిశెట్టిపల్లి సెక్రటరీ కాల్ చేసి వాటర్ పట్టుకుంటామని చెప్పడంతో మా పంచాయతీ నుంచి ట్యాంకర్‌ను పంపించాం. మా పంచాయతీకి అవసరం ఉన్నప్పుడు మొక్కలకు నీళ్ల పోయడానికి కావాలంటే వాళ్ల కూడా ఇస్తారు. అందుకే ఇచ్చాం కానీ రోడ్డు కోసం అయితే ఇవ్వలేదు. మాకు అసలు తెలియదు. తెలిస్తే ఇచ్చే వాళ్లం కాదు. రోడ్డు పని గురించి తెలిస్తే ఇచ్చే వాళ్లం కాదు.

**- సర్పంచ్ చెప్పడం వల్లనే వాటర్ ట్యాంకర్ పెట్టాం : పంచాయతీ గుమస్తా నగేష్, అనిశెట్టిపల్లి...**

రేపు వాళ్లు రోడ్డు పోస్తరంటా... సర్పంచ్ రోడ్డు పోస్తరంటా. వాటర్ ట్యాంకును నింపి పెట్టమన్నారు. పంచాయతీ ట్యాంకర్‌ను ఎలా వాడతారు. కాంట్రాక్టరే చూసుకోవాలి. సర్పంచ్ చెప్పినట్లే చేయాలి కదా. లోతువాగుపంచాయతీ ట్యాంకర్ అడిగాను. వాళ్లు కూడా ఇచ్చారు. మన పంచాయతీ అనిశెట్టిపల్లి పంచాయతీ ట్యాంకర్ కూడా నింపి పెట్టమని చెప్పారు. అందుకే ట్యాంకర్లను నింపి పెట్టాం.

## పీవీకే 5బీ పంప్ హౌస్‌ను తనిఖీ చేసిన ఏరియా జీఎం

*కొత్తగూడెం, మార్చి 21 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్ వేసవి కాలం దృష్ట్యా పీవీకే5బీ జంగిల్‌కి ఉన్న పంప్‌హౌస్‌ను మంగళవారం తనిఖీ చేశారు. పంప్ ఆపరేటర్ రక్షణ దృష్ట్యా పంప్‌హౌస్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని, రుద్రంపూర్ కాలనీకి సరిపడా తాగునీరును మైన్ నుంచి ఫిల్టర్‌బెడ్‌కు పంపించాలని, రెండు బోర్‌హోల్స్ నుంచి తప్పనిసరిగా సబ్‌మెరినసబుల్ పంపులను అమర్చి నడిచే విధంగా చూడాలని, దీనివల్ల పీవీకే 5లో ఒకటవ సిమ్‌లో ఉన్న నీళ్ల ఖాళీ అవుతాయని, దానివల్ల కింగ్ సేఇమ్‌లో కంటిన్యూయస్ మైనర్ సేఫ్టీగా పనిచేరస్తుందని, రెండు యూజీ బోర్‌హోల్స్ నుంచి నీటిని ప్రతీరోజు తీయడం వల్ల వీకే 7 మైన్‌లో ఉన్న పంప్స్‌ను తీసివేయవచ్చని, దీనివల్ల త్వరితగతిన వీకే 7 మైన్‌ను మూయుట త్వరగా అవుతుందని, దీనివల్ల వీకే కోల్‌మైన్స్‌ను ప్రారంభించవచ్చని అన్నారు. రుద్రంపూర్, గౌతంపూర్ కాలనీల్లో ఉన్న కాలనీవాసులకు నీటికొరత రాకుండా చూడాలని చెప్పారు. మైన్ ఏజెంట్ బూర రవీందర్, గ్రూప్ ఇంజనీర్ ఉపేందర్, సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడినడ, సర్వేయర్ ప్రదీప్‌లు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాల్లో సీతాప్రసాద్‌కు సత్కారం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మార్చి 21 - ప్రభాతవార్త:*

శోభాకృత్ ఉగాది నామ సంవత్సరం సందర్భంగా మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఉగాది ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కొత్తగూడెం నుంచి ప్రముఖ నృత్యకారిణి సీతా ప్రసాద్ శిష్యబృందం అద్భుతమైన ప్రదర్శన కనపర్చారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా సీతాప్రసాద్, శిష్యబృందం ప్రత్యేక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆమెను సన్మానించారు.

## అట్టహాసంగా హర్షిణీ డెవలపర్స్ వార్సికోత్సవ వేడుకలు

*ఖమ్మం ప్రభాతవార్త :*




హర్షిణీ ఇన్‌ఫ్రా డవలపర్స్ 9వ వార్సికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఖమ్మంలో కాల్వ ఒడ్డు సమ్మక్క సారక్క ప్రాంతంలో సంస్థ కార్యాలయంలో ఉత్సాహంగా వేడుకలు జరిగాయి. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, కోదాడ, మిర్యాలగూడ బ్రాంచీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వార్సికోత్సవ వేడకలను నిర్వహించారు. హర్షిణి ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత అల్లికవెంకటేశ్వర్లు ఈసందర్భంగా మాట్లడుతూ..తమ సంస్థ కస్టమర్ల మనుసును దోచుకుందని, కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా పాటుపడుతూ ముందుకు సాగుతున్నామని మా సంస్థపై ఉన్న నమ్మకమే రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నామని అన్నారు. భూమిని నమ్ముకున్న ఏ వ్యక్తి నష్టపోయే అవకాశాలు లేవని, తమ సంస్థను ఆదరించి అక్కున చేర్చుకున్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీజన్లకు 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

**- కారుణ్యనియామకాలను పునరుద్దరించాలి**

**- తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం**

*పాల్వంచ, మార్చి 21 - ప్రభాతవార్త:*



తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టీజన్‌గా నియమింపబడిన వారు చాలీచాలని జీతాలతో బతుకు వెళ్లదీస్తున్నారని, వారికి పర్సనల్ పే ను బేసిక్‌లో కలపాలని, ఆర్టీజన్లకు 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. పాల్వంచలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధనకై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌లు పాల్గొని మాట్లాడారు. 2004 వరకు నియమింపబడిన ఉదోనయగులకు ఇచ్చిన నియామక ఉత్తర్వుల్లో ఎటువంటి పెన్షన్ ఇస్తామని చెప్పలేదని, ప్రభుత్వం నుంచి కూడా 2004 వరకు ఉన్న ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని యాజమాన్యం అమలు చేయాలని కోరారు. కారుణ్య నియామకాలు ప్రక్రియ నిర్వహించాలని, వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. 1535 యూనియన్ అధ్యక్షుడు ఎంఏ వజీర్, మజీద్, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, మాధవరావు, సదానందం, మంగీలాల్, సుధీకర్, సీతారాంరెడినడ, బ్రహ్మజి, స్వామి, సునీల్, రవీందర్, రాందాస్, గిరిధర్, సతీష్, రామారావు, కోటేశ్వరరావు, రాజేంద్ర, మహేష్, దానయ్యలు పాల్గొన్నారు.

# శ్రీరాగా స్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 21 - ప్రభాతవార్త:*





మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీలో ఉన్న శ్రీరాగా ప్లే స్కూల్‌లో ముందస్తుగా మంగళవారం ఉగాది పండుగను అంగరంగ వైభవంగా జరిగింది. ముందస్తుగా కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, డైరెక్టర్ మల్లారపు కవితలు పూజా కార్యక్రమాలు చేసి ఉగాది సంబురాలు ప్రారంభించారు. పాఠశాల ఆవరణ అంతా మామిడి తోరణాలతో, పూలమామాలలతో, ముగ్గులతో ఉగాది ఉట్టిపడేలా కనుల పండుగగా అలంకరించారు. తల్లిదండ్రులందరూ స్వయంగా పిండి వంటలు తయారు చేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులు రాంబాబు, రాధిక, పద్మావతి, పుష్పలత, నవ్యశ్రీలు పాల్గొన్నారు.




# బహిరంగ సభను జయప్రదం చేయండి

**- సీపీఎం ఖమ్మంజిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 21 (ప్రభాతవార్త):



జన చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 23 గురువారం సాయంత్రం 5 గంటలకు నగరంలోని గాంధీచౌక్‌లో జరుగబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. మంగళవారం ఖమ్మం నగరం సుందరయ్య భవన్‌లో టూటౌన్ కమిటీ పి. వాను ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో మూడవసారి బీజేపీ అధికారంలో వస్తే ఈ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్మడం ఖాయమని ఆరోపించారు. దేశాన్ని దోచుకోవడానికి, అదానీ, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు మోదీ స్వేచ్ఛ ఇచ్చాడని, దేశ సంపదనంతా వారు కొల్లగొడుతున్నారని అన్నారు. రాబోయే కాలంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపకపోతే దేశం సర్వనాశనం అవుతుందని, వారి దుర్మార్గాలను ప్రజలకు తెలియజేయడానికే జనచైతన్య యాత్ర ప్రారంభం అయిందని తెలిపారు. ఈ బహిరంగ సభలో ఖమ్మం మాజీ ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్, తదితర నాయకులు పాల్గొంటారని తెలియజేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, గౌస్, సూర్యం, ఉపేంద్ర, హుస్సేన్, భద్రం, వెంకన్న, నాగరాజు, నాగేశ్వరరావు, పకీరు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదర్శ్ సురభి జన్మదిన వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 21 (ప్రభాతవార్త):



మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి జన్మదిన వేడుకలు మంగళవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఉప మేయర్ ఫాతిమా జోహారా ముక్తార్, ఫ్లోర్ లీడర్, సీనియర్ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, కమర్తపు మురళి, బిఆర్‌ఎస్ నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో స్టేట్ టాపర్‌గా నిలిచిన రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థిని

ఖమ్మం విద్యావిభాగం, మార్చి 21 (ప్రభాతవార్త):



ఇండియన్ బ్రిలియన్స్ ఒలంపియాడ్ (అసోసియేటెడ్ విత్ తెఫ్) వారు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్‌లో రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థిని యం. సౌమ్యశ్రీ రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి పొంది, ఎస్‌బిఐటీ కాలేజీలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో ఖమ్మంజిల్లా జడ్జి డాక్టర్ టి. శ్రీనివాసరావు చేతులమీదుగా మెమోంటో, స్టేట్ టాపర్‌గా సర్టిఫికెట్లను స్వీకరించింది. ఈ సందర్భంగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో అభినందన సభ ఏర్పాటు చేశారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు సైన్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి పొందిన యం. సౌమ్యశ్రీని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కూల్ విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనపరుస్తున్నారని అన్నారు. విద్యార్థి దశనుంచే మంచి క్రమశిక్షణ, అలవాట్లు, కష్టపడే తత్వం, ఆచరణ వంటి విత్తనాలు నాటితే గెలుపు అనే పంట వస్తుందని, అప్పుడే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం. ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞ పాఠశాలలో ఉగాది వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, మార్చి 21 (ప్రభాతవార్త):



వీడీవోస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాలలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు సంప్రదాయ వస్త్రాలతో పాల్గొని తమ పాఠశాల ప్రాంగణాన్ని పసుపు, కుంకుమ, పూలు, మామిడి తోరణాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ చిన్ని చిన్ని పలుకులతో నక్షత్రాలు, రాశులు, పంచాగశ్రవణాన్ని చదివి వినిపించి, షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని దేవునికి నివేదించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఉగాదిని ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు నూతన సంవత్సరంగా జరుపుకుంటారని, ఉగాది అంటే యుగానికి ఆది అని, ఉగాదిని యుగాది అని కూడా అంటారని తెలిపారు. ఆరు రుచులతో చేసే ఉగాది పచ్చడి దివ్యౌషధమని, వేపపువ్వు, చింతపండు గుజ్జు, కొత్తబెల్లం, మామిడి ముక్కలు, ఉప్పు, కారంతో తయారయ్యే ఈ పచ్చడి మంచి ఔషధంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

**-చర్ల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతా**

**-కలెక్టర్ అనుదీప్**

చర్ల (ప్రభాతవార్త):



చర్ల పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చర్ల మండల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. చర్ల పట్టణ కేంద్రంలో సుమారు కోటి రూపాయలతో వ్యయంతో నూతనంగా నిర్మించబోయే గ్రంథాలయ భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని పరిశీలించేందుకు మంగళవారం చర్లకు వచ్చిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆరాతీసారు. తహసిల్దారు కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా నిర్మితమవుతున్న సిహెచ్‌సీ భవనాన్ని ఆయన పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌కు పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గ్రంథాలయాన్ని పరిశీలించి పాత పుస్తకాలను డిస్మాంటిల్ చెయ్యాలని సూచించారు. వీటి స్థానంలో కొత్త పుస్తకాలు తెప్పించాలని అన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని లైబ్రేరియన్ వంశీకృష్ణకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలో మిషన్ భగీరథ నీటి విడుదల సక్రమంగా లేదని కొన్ని ప్రాంతాలలో ఇంకా పైపులైన్ చెయ్యలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడతానని అన్నారు. తహసిల్దారు కార్యాలయం శిథిలావస్థలో ఉందని నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యాలని గ్రామస్తులు చీమలమర్రి మురళీ, దొడ్డి తాతారావు, సర్పంచ్ కాపుల కృష్ణ, ఉపసర్పంచ్ శిరిపురపు శివలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. పరిశీలిస్తామని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం అవుదామని, తన వంతు కృషిచేస్తానన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ భరణిబాబు, ఎంపీడీఓ రామకృష్ణఉ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రెజొనెన్ శ్రీనగర్‌లో ఘనంగా ఉగాది వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, మార్చి 21 (ప్రభాతవార్త):



స్థానిక శ్రీ నగర్ కాలనీ రెజొనెన్స్ స్కూల్లో తెలుగు సంవత్సరాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి, మామిడి తోరణాలు తరగతి గదులకు అలంకరించి వన వసంతానికి స్వాగతం పలికి, షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తమ స్నేహితులకు, ఉపాధ్యాయులకు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనంద తన్మయత్వం చెందుతూ, చిరునవ్వులను చిందిస్తూ ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ ఉగాది పండుగను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.. ఉగాదిలో 'ఉగ' అనగా.. నక్షత్ర గమనం అని, 'ఆది' అనగా మొదలు అనగా.. ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయిందని, ఇది తెలుగు వారి మొదటి పండుగ, తెలుగు సంవత్సరం ఈరోజు నుంచే ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు యం. ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయత సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అడవులను రక్షించుకోవాలి

**-మణుగూరు జడ్పీటీసీ**

**పోశం నర్సింహారావు**

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 21:* అడవులను రక్షించుకోవాలని, అడువులను పెంచడం ద్వారా ఆక్సిజన్ పుష్కలంగా లభిస్తుందని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు అటవీ శాఖ ఆధ్వర్యంలో తోగ్గూడెం గ్రామంలోని సమ్మక్క సారక్క ఆలయం వద్ద ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అడవులను రక్షించడం వల్ల



విస్తృతంగా వర్షాలు కురుస్తాయని, పంటలు బాగా పండుతాయని, అడవులను రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. తొలుత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు ద్వాలియా, సర్పంచులు బొగ్గం రజిత, కారం ముత్తయ్య, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, మడి వీరన్నబాబు, మేకల రవి, ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంటచేలో అడవి గేదె

**అడివి బర్రెను చూసేందుకు పెద్ద ఎత్తున వచ్చిన సమీపగ్రామాల ప్రజలు**

*కరకగూడెం,(ప్రభాతవార్త):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం గ్రామ శివారులోని వరిచేలను మేసేందుకు సమీపఅడవి నుండి అడవి గేదెల మంద సోమవారం రాత్రి వచ్చింది.రఘునాథపాలెం గ్రామానికి చెందిన సమ్మయ్య వరి చేనును ధ్వంసం చేసి పక్కనే ఉన్న గోగు ముత్తయ్య మిర్చితోటలో పొట్లాడుకున్నట్లు సమాచారం.ఒక అడవి గేదె లేవలేని స్థితిలో ఉండిపోయింది.ఉదయం ముత్తయ్య మిర్చితోట దగ్గరకు వెళ్లగా అతనికి అడవి గేదె కనిపించింది.భయంతో పరుగెత్తుకుంటూ గ్రామంలోకి వచ్చి గ్రామస్తుకు విషయం తెలుపగా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.అనంతరం అటవీ శాఖ అధికారులు వచ్చి పరిశీలించి వైద్యపరిక్షల కోసం గేదెను బోనులో ఎక్కించుకొని వరంగల్ పశువుల ఆసుపత్రికి తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*కరకగూడెం,(ప్రభాతవార్త):*



ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు,బీఆర్ఎస్‌పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నేతృత్వంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి తెలంగాణ గ్రామీణ భివృద్ధి ఉద్యోగుల సంక్షేమ సంఘ (సెర్ప్) ఉద్యోగులు పాలాభిషేకం నిర్వహించారు.సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేసినందుకు వారు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్‌ను కరకగూడెంలోని ఆయన నివాసంలో సెర్ప్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విప్‌ను శాలువాతో సత్కరించారు ప్రభుత్వ విప్ రేగా కాంతారావుతోకలిసి సంబురాలు చేసుకున్నారు.బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మాటని నిలబెట్టుకున్నందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వాలు ఉద్యోగులను వాడుకున్నాయే తప్పా వారిని ఏనాడూ పట్టించు కోలేదన్నారు.ఉద్యోగులకు మంచిరోజులు వచ్చాయని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నమాటను నిలబెట్టుకుందన్నారు. సెర్ప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేత

*కరకగూడెం,(ప్రభాతవార్త):*

ఇందిరాక్రాంతి పథం పథకంలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వివోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన లేక పోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కరకగూడెం ఉన్న వివోఏలు అందరు పారిశ్రామిక విధానాల చట్టం 1947 సెక్షన్ 22సబ్ సెక్షన్ 1 అనుసరిస్తు ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు 12 రోజుల పాటు ఆన్లైన్ ఆఫ్‌లైన్ సేవలను నిలిపి వేస్తున్నట్లు మంగళవారం ఐకేపీ కార్యాలయంలో సీసీ ముత్యాలరావుకు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షురాలు ముత్యాల రమదేవి మాట్లాడుతూ.. రోజు రోజుకు ఆన్లైన్ పనులతో పనిభారం పెంచుతున్నారని పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన కోరికలు నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

## సీపీఎం ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 21:*



జన చైతన్య యాత్ర విజయవంతం చేయాలని కోరుతూ మణుగూరు మండల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 19 నుండి జిల్లాలో జనచైతన్య యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి నాగేశ్వరరావు, లెనిన్ బాబు, ప్రసాద్, నర్సింహారావు, లక్ష్మణ్‌రావు, సాంబశివరావు, సీఐటీయూ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 21:*



మణుగూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నందు గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు మంగళవారం న్యూటిషన్ కిట్లు మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు న్యూటిషన్ కిట్లు ఉపయోగించుకోవాలని తద్వారా మానసిక ఉల్లాసంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, అశ్వాపురం మండల ఆయుర్వేద డాక్టర్ గుమ్మడి అరుణ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, మడి వీరన్నబాబు, మేకల రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసోత్సవం వేడుకలు

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 21:*



ఈ నెల 21 నుండి ఏప్రిల్ 3 వరకు పోషణ మాసోత్సవంలో భాగంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వేడుకలు నిర్వహిస్తున్నట్లు సమితి సింగారం సెక్టార్ సూపర్‌వైజర్ సరోజినీ తెలిపారు. మంగళవారం కూనవరం పంచాయతీ ఎన్టీఆర్‌నగర్ గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ లీలావతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసోత్సవం వేడుకల్లో సర్పంచ్ ఏనిక ప్రసాద్, సూపర్‌వైజర్ సరోజినీ పాల్గొని మాట్లాడారు. తల్లులు అంగన్‌వాడీ కేంద్రంలో చెప్పినట్లుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే పుట్టబోయే ప్రతి బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమేష్, ఇందిరా, లక్ష్మి, లీలావతి, సూరయ్య, మడి వీరన్నబాబు, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**-జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు**

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 21:*



ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీశోభకృత్ నామ సంవత్సరం అందరికి మేలు జరగాలని జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అన్ని రంగాల్లో ఈ తెలుగు నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి జరగాలన్నారు. అన్నింట శుభాలు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకుంటున్నట్లు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన ఎంపీపీ

**-ఆడపడుచులకు అండగా కేసీఆర్ ప్రభుత్వం**

**-ఎంపీపీ గుమ్మడి గాంధీ**

*పినపాక (ప్రభాతవార్త):*



మండలంలోని పలువురు కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను ఎంపీపీ గుమ్మడి గాంధీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జానంపేట రైతువేదికలో మండల వ్యాప్తంగా 24 మంది కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు, వెంకటరావుపేట, దుగినేపల్లి, గోపాలరావుపేట గ్రామాలకు చెందిన ముగ్గురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి ప్రజల కోసం, రైతులకు, విద్యార్థులకు, మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు. పేదింటి ఆడపిల్లల తలిదండ్రులకు వారి ఆడబిడ్డల వివాహం భారం కాకుడదాని ప్రభుత్వం ఆడపడుచుల వివాహానంతరం తల్లిదండ్రులు రూ.లక్షనూట పదహారులను కానుకగా ఇచ్చి ఆర్థిక సహాయం చేస్తుందని వారు అన్నారు. అదేవిధంగా ఆడపిల్లలు చదువు కోసం ప్రత్యేకంగా గురుకులలు ఏర్పాటు చేసి ఉచితంగా నాణ్యమైన విద్య వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, డైరెక్టర్లు పోనుగోటి కామేశ్వరావు, కటకం గణేష్, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్‌లు గోగ్గాల నాగేశ్వరరావు, బడిషా మహేష్, తోలెం కళ్యాణి, ఎంపీటీసీలు పోలిశెట్టి హరీష్, చింతపంటి సత్యం, పార్టీ సీనియర్ నాయకులు భవానిశంకర్, మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, బుల్లిబాబు, బుస్సీ శ్రీనివాసరావు, సోషల్ మీడియా ఇంచార్జ్ గాండ్ల అశోక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు ఏరియాలో పది టన్నుల కాపర్ కేబుల్ మాయం..?

**- మాయమైందా.. ఛోరీ జరిగిందా..? - మాయమైన కేబుల్ విలువ రూ.50 లక్షలని సమాచారం..**
**- బయటకు రాకుండా ముడుపులతో సరి - విలువైన కేబుల్ మాయంపై పలు అనుమానాలు**

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఏరియా స్టోర్‌లో రూ.లక్షల విలువైన పది టన్నుల కాపర్ కేబుల్ మాయమైనట్లు తెలిసింది. ఏరియా వ్యాప్తంగా వివిధ విభాగాలతో పాటు గనులలో తీసేసినటువంటి కేబుల్‌ను స్టోర్‌కు తరలిం చారని సమాచారం. స్టోర్‌లోని ఒక ప్రత్యేక మైన గదిలో విలువైన కేబుల్‌ను భద్రపరి చారని సమాచారం. ఇలా నిలువ చేసిన టన్నుల కొద్ది ఉన్న కాపర్ కేబుల్ నెల క్రితం బయటకు తరలి పోయినట్లు తెలుస్తుంది. ఈ విషయం బయటకు పొక్కకుండా గుట్టు చప్పుడు కాకుండా అధికారులు దీనిపై విచారణ కూడా చేసినట్లు తెలుస్తుంది. కేబుల్ మాయమైన సమయంలో ఆరోజు అక్కడున్న సీసీ కెమెరాలు కూడా పనిచేయక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఇంత జరిగినప్పటికీ ఎస్అండ్‌పీసీ అధికారులలో, సింగరేణి అధికారులలో ఎలాంటి చలనం లేకపోవడంపై వారి నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకునే విధంగా తెలుస్తుంది. కేబుల్ మాయం వెనుక అనేక అనుమానాలకు తావిస్తుంది. సీజ్ చేసినటు వంటి కేబుల్ స్టోర్‌లో భద్ర పరిస్తే రూ.లక్షల విలువైన దానిని కాపాడకుండా మాయంపై గోప్యం ప్రదర్శించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీజ్ చేసిన స్టోర్ తాళాలు తీయాలంటే సంబంధించిన స్టోర్ బాధ్యుడు, ఎస్అండ్‌పీసీ అధికారుల అనుమతి అవసరం ఉంటుందని తెలిసింది. అలాంటిది స్టోర్‌లోని టన్నుల బరువైన కాపర్ కేబుల్ మాయం కావడం అంటే దాని వెనుక పెద్దల హస్తం కూడా ఉండొచ్చని తెలుస్తుంది. కేబుల్‌ను సామాన్యంగా మోసుకొని వెళ్లే పరిస్థితి కూడా ఉండదు. దాని కోసం భారీ వాహనం అవసరం ఉంటుంది. అంతే కాకుండా దానిని వాహనం పైకి ఎక్కించాలంటే మరో పొక్లెన్ లాంటి వాహనం కూడా అవసరం ఉంటుంది. అలాంటి పరిస్థితిలో ఇంత విలువైన కేబుల్ ఎలా మాయమైంది. ఎవరెవరి హస్తం ఉంటుంది అనే దానిపై విజిలెన్స్ అధికారులు కూఫీ లాగితేనే అసలు విషయ ం వెలుగుచూసే అవకాశం ఉంటుంది. కేబుల్‌ను ముందస్తుగానే ప్రణాళిక వేసుకొని బయటకు తరలించి అమ్ముకొని ఉంటారన్న అనుమానం వ్యక్తం అవుతుంది. సింగరేణి అధికారులు మాత్రం ఈ విషయంపై మౌనమే అంగీకారం అన్న రీతిలో ఉండటంతో కింది నుంచి పై స్థాయి వరకు హస్తం ఉంటుందని తెలుస్తుంది. ఈ వ్యవహారాన్ని తెలిసిన కొందరు సంబంధిత అధికారుల వద్దకు వెళ్లి బేరమాడి ముడుపులు కూడా తీసుకున్నట్లు తెలిసింది. ఎవరూ రారు, మేము చూసుకుంటామంటూ వారికి భరోసా ఇవ్వడంతో నెల రోజులుగా సద్దుమనిగిన ఈ వ్యవహారం ఆకస్మికంగా వెలుగు చూసింది. ఆరోజు ఎందుకు సీసీ కెమెరాలు పనిచేయలేదు..?, విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు ఏం చేస్తున్నారు..? అనే అంశంపై విచారణ చేస్తే అసలు విషయ వెలుచూస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.




## ఇల్లెందు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్లు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలో డైరెక్టర్లు మంగళవారం పర్యటించారు. డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ పీపీ జి.వెంకటేశ్వరరెడ్డిలు పర్యటించారు. ఇల్లెందులోని జేకే ఉపరితలగని, టేకులపల్లిలోని కోయగూడెం ఉపరితలగనుల్లో వ్యూ పాయింట్ నుంచి గనిలోని పని ప్రదేశాలను పరిశీలించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ నిర్ధేశించిన లక్ష్యాన్ని గడువులోపే సాధించినందుకు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజును, అధికారులను, ఉద్యోగులను డైరెక్టర్లు అభినందించారు. బొగ్గు ఉత్పత్తిలో ఇల్లెందు ఏరియా రికార్డులను అలాగే కొనసాగించాలని, రాబోయే ఆర్థిక సంవత్సరం (2023-23 లక్ష్యాన్ని అమలు చేయాలని, యంత్రాల పని గంటలను పూర్తిగా ఉపయోగించుకోవాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి సంస్థ పురోగతికి పాటుపడాలని, అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకరరావ్, ప్రాజెక్టు ఆఫీసర్లు బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, గని మేనేజర్ పూర్ణచందర్, సౌరబ్‌సుమన్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య,శివశంకర్, సెక్యూరిటీ అధికారిఅంజిరెడ్డి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ సంబరాలు

**వైరా, మార్చి21,ప్రభాతవార్త:**
సంపూర్ణ ఆరోగ్యం కోసం చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు బీజాన్‌బీ, మాలతిలు అన్నారు. మంగళ వారం మండల పరిధజలోని అష్ణగుర్తి, తాటిపూడి గ్రామాల నందు గల అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా చిరు ధాన్యాలు ఆహార పిరమిడ్‌పై అవగాహన కల్పించారు. ఆహారం తీసుకునే విధానం, తక్కువ ఏమి తినాలి, మధ్యస్థంగా ఏమి తినాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రామచంద్రయ్య, సర్పంచ్ పెద్ద భద్రయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.





## న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఆయూష్ న్యూట్రిషన్ కిట్లను జిల్లా సినియర్ మెడికల్ అధికారి రాజేందర్, మండల వైద్యరాలు, గడిపల్లి విజయశ్రీ ఆధ్వర్యంలో మంగళశారం విద్యార్థినిలకు పంపిణీ చేశారు. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థినిలకు రాగి లడ్డును పంపిణీ చేశారు. పరీక్షల సమయంలో పిల్లలకు అంటు వ్యాధులు తదితర సమస్యలు ఆయుష్ కిట్లు కవచంలా పనిచేస్తాయని అన్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆయుష్ కిట్లు ఉపయోగ పడతాయని అన్నారు. అందరు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్తానిక సర్పంచ్ బోడ నిరోషమంగీలాల్, ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వనాలు పరిశీలన

**టేకులపల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని బోడు, కొప్పురాయి, బోడు గ్రామపంచాతీలలో ఏర్పాటు చేసిన బృహాత్ ప్రకృతి వనాలను, బోడు కొప్పురాయి మొక్కంపుడు, పెట్రాంచెలక, ఏర్రాయిగూడెం గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన నర్సరీలను మండల అభివృద్ధి అధికారి దుద్దుకూరి బాలరాజు మంగళవారం పరిశీలించారు. బృహాత్ పల్లెప్రకృతి వనాలను నర్సరీలను జాగ్రతగా కాపాడాలని, మొక్కలను వెంట వెంటనే నీటిని అందించాలని, ఎటువంటి ఆశ్రద్ధ వహించకూడదని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీవో కాలంగి శ్రీనివాస్, కార్యదర్శులు సరిత, రజిత, క్షేత్ర సహాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న క్షేత్రాలు సందర్శన

**కామేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :**
కామేపల్లి మండల పరిధిలో కొమ్మినేపల్లి, కొండాయిగూడెం, జాస్తిపల్లి, ముచ్చర్ల రెవిన్యూ గ్రామాలలో మొక్కజొన్న సాగు చేసిన మొక్కజొన్న క్షేత్రాలను మంగళవారం సందర్శించి మొక్కజొన్న పంటలు కొంత మేరకు ఈ మధ్య వచ్చిన వర్షానికి పడిపోయాయి. ఆయా క్షేత్రాలను పర్యటించి కామేపల్లి రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. మొక్కజొన్న కోసిన వారు గింజలు తడవకుండా టార్పల్లిన్స్‌తో కప్పుకోవాలని, మొక్క జొన్న గింజలు ఆరబెట్టి కల్లాలు భూమికి ఒక అడుగు ఎత్తులో ఉండేలా చేసుకోవాలని, కొంత మొక్కజొన్న పంట కంకులు వచ్చిన గాలికి కింద వాలిపోయి పడిపోయాయి. ఈ విధంగా ఉన్న మొక్కజొన్న లేపకూడదు. గాలికి పడిపోయిన మొక్కజొన్నలను పైకి లేపకూడదు. లేపితే మొక్క జొన్న కర్రలు విరిగిపోయే అవకాశం ఉంటుంది. కావున పడిపోయిన 10రోజులు వరకు నీరు పెట్టవద్దని, యూరియా ఎరువులు వేయొద్దని, మొక్కజొన్న పంట నీటిలో ఉంటే నీరు నిల్వ ఉండకుండా మురుగునీరు బయటకు పోయే విధంగా చూసుకోవాలి. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల మాదవరావు, రాములు, బి తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు ఎస్‌కె మున్ని, జీ ఉష, బి మహేష్, బి జగదీశ్వర్, ఎం చంద్రకళ పాల్గొన్నారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ

**చింతకాని, మార్చి 21, ప్రభాతవార్త :**
మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణకు గురైన సంఘటన మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో మంగళవాంర చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాలు మేరకు పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన ఇనుకుల్ల నారాయణమ్మ (60) మంగళవారం ఉదయం 11గంటల సమయంలో ఆమె ఇంట్లో భోజనం చేస్తుండగా ఒక గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఇంట్లోకి చొరబడి ఆమె గొంతు పిలుకుతుంటే ఆమె కేకలేస్తున్న క్రమంలో బంగారపు గొలుసులను తెంచుకొని ఇంటి గోడ దూకి పారిపోయినాడని ఆమె తెలిపారు. ఈ నింధితుడు గత రెండు రోజుల నుంచి అదే ఇంటి దగ్గర రెక్కి నిర్వహించిరని మంగళవారం ఉదయం నారాయణమ్మ భర్త గెదెలు తొలుకొని పొలానికి వెళ్ళడాన్ని గమనించిన ఆ నింధితుడు వెంటనే ఇంట్లో చొరబడి ఈ ఘటనకు పాల్పడ్డాడని ఆమె తెలిపారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోషణ పక్షోత్సవాలు



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు ఈనెల 20నుండి ఏప్రిల్ మూడు వరకు నిర్వహించనున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కె.ఎం తార మంగళవారం తెలిపారు. బోమ్మనపల్లి సెక్టార్,బోడు సెక్టార్ , టేకులపల్లి సెక్టార్, గంగారం సెక్టార్‌లలో భర్త భార్యలతో మిల్లెట్స్ వంటలు వండించడం జరిగిందన్నారు. మిల్లెట్స్ వల్ల కలిగే గర్భిణిలకు బాలింతలకు రక్త హీనతను ఆరికడుతుందని, పిల్లలకు పోషక విలువలు పెరుగుతాయని, పిల్లల ఎదుగుదలకు, మానసికంగా ఆరోగ్యానికి తోడ్పతాయని, గర్భిణీ బాలింతలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్స్,ఆయాలు, సూపర్‌వైజర్స్ కె. సక్కుబాయి, జి. లక్ష్మి, కె. అనురాధ, కె. యశోధమ్మ గర్భిణిలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్ట పోయిన రైతులను అదుకోవాలి

**టేకులపల్లి,ప్రభాతవార్త:**



ఆకాల వర్షంతో నష్టపోయిన రైతులకు అదుకోవాలని సీపీఐ పార్టీ రైతు సంఘం నాయకులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోత్ రాంచందర్‌నాయక్ ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని రైతుల పండించిన పంట గింజను ప్రభుత్వామే కొనుగోలు చేయాలని,, మొక్కజోన్న, మిర్చి రైతుల పంటలను సర్వే చేసి ప్రభుత్వాన్ని తక్షణమే నివేదిక ఇచ్చి న్యాయం చేయాలని ప్రభుత్వంను కోరారు.

## ఆర్‌టిఏ కార్యాలయం వద్ద కోలాహలం



**అశ్వారావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:**
అశ్వారావుపేటలో ఆర్‌టిఏ సబ్‌యూనిట్ కార్యాలయ సేవలు ఇటీవల అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. కాగా మొదటి రోజైన మంగళవారం ప్రజల రద్దీతో కార్యాలయం వద్ద కోలాహలం నెలకొంది. కొత్త డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చిన జనంతో ఆర్‌టిఏ కార్యాలయ ఆవరణం వద్ద సందడి నెలకొంది. ప్రతీ మంగళవారం, శుక్రవారం కార్యాలయం వద్ద సేవలు అందజేయడం జరుగుతుందని కావున ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## గంగారం పాఠశాలలో ఉగాది వేడుకలు



**అశ్వారావుపేట టౌన్, మార్చి 21 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని గంగారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తీపి, వగరు, పులుపు, ఉప్పు, కారం, చేదు అనే షడ్రుచుల ప్రాధాన్యతను, ఉగాది ప్రాసస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఆవరణలో గల మామిడి, వేప పూతతో ఉగాది పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు పంచారు. మధ్యాహ్నభోజనాన్ని అరటి ఆకులో సాంప్రదాయబద్ధంగా వడ్డించారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పండుగల ప్రాశస్త్యం, ఆచార సాంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు.

## "ఆరోగ్య మహిళ" ను సద్వినియోగం చేసుకోండి

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 21, ప్రభాతవార్త**



"తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని" రాష్ట్ర పర్యవేక్షకులు సైదులు కోరారు. మంగళవారం మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఆరోగ్య తెలంగాణా సాధించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య మహిళకార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మండలంలోని మహిళలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని" సిబ్బందిని ఆదేశించారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యం



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 21, ప్రభాతవార్త**
"పోషకాహారంతోనే ఆరోగ్యం చేకూరుతుందని, గర్భిణీలు, బాలింతలు తప్పని సరిగా పోషకాహారం తీసుకోవాలని" సిడిపిఓ నిర్మలాజ్యోతి కోరారు. పోషక్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోనిపంచాయతీ కార్యాలయంలో ఐసిడియస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంలో వైవిధ్యం పాటించాలని, పరిశుభ్రతలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్స్ గంగాజలం, అరుణ కుమారి, సర్పంచ్ పద్మ, సెక్రటరి ఖాదర్, అంగన్‌వాడీటీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు ఉపాధిహామీ ఉద్యోగుల వినతి



**దమ్మపేట/అశ్వారావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:**
ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన ఉపాధిహామీ కాంట్రాక్ట్ ఉద్యోగులు మంగళవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగుల మాదిరిగానే ఉపాధిహామీ పథకంలో 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న 3874 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు పే స్కేల్ ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అదే విధంగా ఇతర సమస్యలను కూడా వివరించారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే మెచ్చా ఈ అంశంపై తాను ముఖ్యమంత్రితో మాట్లాడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల జెఎసి చైర్మన్ వి సుధాకర్‌రావు, కోశాధికారి జిడిఆర్ పట్నాయిక్, పి రాఘవరావు, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాల ఎపిఓలు, ఇసిలు, టిఎలు, కంప్యూటర్ ఆపరేటర్‌లు, అకౌంట్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇమ్యునిటి కిట్‌ల పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:**



స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం ఇమ్యునిటి కిట్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు అనేక రకాల సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తుందని అందులో భాగంగా విద్యార్థులు ఆరోగ్యంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండాలని ఆయుష్ అనే కార్యక్రమంలో ఇమ్యునటి కిట్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి డాక్టర్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ అవతారంలో అమ్మవారు

**అశ్వారావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త**



మండల పరిధిలోని శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయ తిరునాళ్ళ నేపథ్యంలో మంగళవారం అమ్మవారు భక్తులకు శ్రీనూకాలమ్మ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జాతర 3వ రోజు నేపథ్యంలో అమ్మవారికి కుంకమ పూజలు, నీరాజన మంత్రపుష్పములు, చండీ పారాయణ, విశేష పూజలు పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సాయంత్రం జాతర నేపథ్యంలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:**
మండలంలోని పలువురు లబ్దిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 95 మంది లబ్దిదారులకు రూ.95,11,020ల విలువ చేసే చెక్కులను పంపిణ చేసిన అనంతరం మెచ్చా మాట్లాడుతూ పేదింట ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం ఒక వరమని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బండి పుల్లారావు, చిట్లూరి ఫణీంద్ర, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




## సెంట్రల్ లైటింగ్ ,కోర్టు మంజూరు పట్ల హర్షం



**దమ్మపేట రూరల్ ,మార్చి21 ప్రభాతవార్త :**
ఎప్పటినుండో సెంట్రల్ లైటింగ్ లేక దమ్మపేట పట్టణం కళావిహీనంగా మారిందని పట్టణ ప్రజలు ఎందరినో రాజకీయవేత్తలను ఆశ్రయించి నిరుత్సాహానికి గురయ్యారు. ఈ క్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు తన పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరుచేయించడంలో కృతకృత్యులయ్యారు. ఇందుకు గాను ప్టణంలోని బిఆర్‌యస్ కార్యాలయం ఎదురుగా కార్యకర్తలు మంగళవారం సాయంత్రం బాణాసంచా కాల్చి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా దమ్మపేట ఉపసర్పంచ్ దారా యుగంధర్, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ మందలపల్లి నుండి జయలక్ష్మీ థియేటర్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేసిన యంయల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీనితో పాటుగా పట్టణంలో సబ్‌కోర్టు ను మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ చిన్నశెట్టి సత్యనారాయణ, పామాయిల్ సంఘం డైరెక్టర్ కొయ్యల అచ్యుతరావు, పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు, యార్లగడ్డ బాబు,కోఆపషన్ సభ్యులు షేక్ బుడే, స్థానిక నాయకులు పండూరి వీరబాబు, కుమార్, చిట్టెమ్మ, పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ మెచ్చా కు సత్కారం



**దమ్మపేట రూరల్ ,మార్చి21 ప్రభాతవార్త :**
పట్టణానికి కాంతుల శోభను ప్రసాదించడం,జిల్లా సబ్‌కోర్టు మంజూరు, ప్రతివీదిలో సిసిరోడ్ల నిర్మాణాల వంటి అభివృద్ధి పనులను శరవేగంతో మంజూరు చేయిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుని మంగళ వారం పలువురు శాలువాతో సత్కరించారు. వారిలో కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ చిన్నశెట్టి సత్యనారాయణ, పందేటి వెంకటేశ్వరరావు, భాస్కరరావు, అప్పారావు, గోపి,దేవయ్య, రాధాకృష్ణమూర్తి, ఉన్నారు

## హాత్‌సేహాత్ జోడో అభియాన్ యాత్ర



**దమ్మపేట, మార్చి 21 ప్రభాతవార్త:**
దమ్మపేట మండలంలో మంగళవారం హాత్‌సేహాత్ జోడో అభియాన్ యాత్రను టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ సందేశాన్ని కరపత్రాలను ప్రతీఒక్కరికి అందజేశారు. అనంతరం నాగమణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, పోడు భూములకు హక్కుపత్రాలు, రూ.500లకే గ్యాస్ సిలెండర్, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, పొదిలి జ్యోతి, ఏసుమణి, కూకలకుంట నాగబాబు, చిలక శ్రీను, చీకటి కన్నయ్య, నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్య పట్ల తల్లిదండ్రులు ఆసక్తి కనబరచాలి



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 21**

గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేరి ్పంచే క్రమంలో తల్లి దండ్రులు ఆసక్తి కనబరచాలని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు. సింగరేణి మండలం జైత్రాంతండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వారి ్షకోత్సవం నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష్శ్రీ అధ్యక్షతన జరిగిన సభకు విద్యార్థులు, తల్లిదండ్రులు బారీగా హాజరయ్యారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో 12 మంది విద్యార్థులతో గతంలో పాఠశాల నడుస్తుండగా నేడు ఉపాధ్యా య్యయ సిబ్బంది కృషితో 60 మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎంఇఓ జయరాజు మాట్లాడుతూ ఈ గ్రామంలో గిరిజన కుటుంబాలు విద్యపట్ల చూపిస్తున్న ఆసక్తికి ధన్యవాదాలు తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని ఉన్నత చదువు చదివేంతవరకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నందని చెప్పారు. సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఈ ప్రాంతంలోనే ఏకలవ్య పాఠశాల నిర్మాణపనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో పూర్తి స్థాయిలో ఉన్నత విద్యను కల్పించే క్రమంలో కోట్లాది రూపాయల వ్యయంతో పాఠశాల నిర్మాణం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించే క్రమంలో మన వూరు-మన బడి కార్యక్రమం ద్వారా విద్యుత్ తాగునీరు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో చీమలపాడు సర్పంచ్ మాలోతు కిసోర్ మాజీ ఎంపిటిసి మట్కు, కవిత, ఉపాధ్యాయురాలు ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

## మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఉమాశంకర్ పుట్టినరోజు వేడుకలు



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 21**

కారేపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, సర్పంచ్‌లు ,ఎంపిటిసిలు, కార్యకర్తలు గజమాల వేసి బాణాసంచా కాలుస్తూ శాలువాతో సన్మానించారు. కేక్ కూడా కట్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ య్య, అజ్మీర వీరన్న, అడపా పుల్లారావు, దమ్మాలపాటి ప్రసాద్, శివరాత్రి అచ్చయ్య, పుటా ట నాగేశ్వరరావు, చెవుల చందు, బానోతు మోహన్, సర్పంచ్‌లు బానోతు కుమార్, ఇస్లావత్ సుజాత, ఎం ఆదినారాయణ, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, అజ్మీర నాగేశ్వరరావు, కురసం సత్యనారాయణ, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, వాంకుడోతు నరేష్, షేక్ షఫీ, ఎర్రబెల్లి రఘు, రాంకిషోర్‌నాయక్, మండల బిసి సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, గుగులోతు హారు, బానోతు కోటి, ఎస్సీ సెల్ తిప్పారపునాగేంద్రబాబు, మైనార్టీ నాయకులు షేక్ గౌస్ పాషా, జాలా సాంబ, బానోతు వీరన్న, ఆంగోతు మత్రు, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను పాల్గొన్నారు.

# 24న పేరుపల్లిలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 21**

మండల బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఈనెల 24న పేరుపల్లిలో ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి సంబందించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. పేరుపల్లి సమీపంలోగల పది పంచాయతీలకు సంబందించి కార్యకర్తల సమీక్షా సమావేశానికి మంగళవారం గురవమ్మ గుడి వద్ద స్థలాన్ని పరిశీలించారు. సుమారు 1500 మందికి పైగా బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు హాజరయ్యేవిధంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు ఉమాశంకర్ తెలిపారు. సింగరేణి మండలంలో పేరుపల్లి, కారేపల్లితో పాటు మరో రెండు గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాలకు జిల్లానేతలతో పాటు జిల్లా ముఖ్యనేతలు హాజరయ్యే విధంగా సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ కమిటిలు ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలను హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ అయిలయ్య, బానోతు కుమార్,దేగల ఉపేందర్, దారావత్ మంగీలాల్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుడు అంటే అన్ని రూపాల్లో ఉన్న దేవుడు



**వైరా, మార్చి21,ప్రభాతవార్త:**

వైరా మండల ఎంపిడివో కార్యాలయంలో వైరా మండల ఉపాధ్యాయ కవులు, కళాకారులకు నూతన తెలుగు సంవత్సరాది శుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా కవి సమ్మేళనం సన్మానోత్సవ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము చదువుకునే రోజుల్లో, ఈ రోజుల్లో ఉన్నటువంటి మౌళిక సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, ఆర్థిక వసతులు ఏమి లేవని అయినా కూడా ఆనాడు మాకు బోధించిన గురువులు సహాయ సహకారాలతో ఎంతో కష్టపడి చదువుకున్నామని, అలాంటి గురువులు వలనే ఈ రోజున నేను మా కుటుంబంలో ఉన్న ప్రతిఒక్కరూ మంచి స్థాయికి ఎదిగామని ఇప్పుడు మీలాంటి గురువుల వలన మీ పాఠశాలలో చదువుకునే పిల్లలందరూ కూడా రాబోయే రోజుల్లో ఉన్న స్థాయికి ఎదిగి పెద్ద పెద్ద ఉద్యోగాల్లో స్థిరపడి ఈ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడాలని కొనియాడారు. ఈ సందర్భంగా గురువుల్లో దాగి ఉన్న కవులు, రచయితలు, గాయకులను ప్రత్యేకంగా సన్మానించారు. అదేవిధంగా వైరా మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేని ప్రత్యేకంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, గురువులు నాగబత్తిని భాస్కర్‌రావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సూర్యభాస్కర్‌రావు, ఎంఈవో వెంకటేశ్వర్లు, వైరా పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దెల రవి, వైరా పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## విద్యార్థినీలకు హెల్త్ కిట్లు పంపిణీ



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 21**

కారేపల్లిలోగల కస్తూరి బా విద్యాలయంలో ఆర్డిబి ఆదేశాల మేరకు ఆయుర్వేదిక్ మెడికల్ కిట్స్‌ను విద్యార్థ్ నీలకు అందజేసారు. డాక్టర్ హెచ్ కోక్యానాయక్, డాక్టర్ జి తన్మయ ఆధ్వర్యంలో మందులకు సంబందించి అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యారు ్దలకు మానసిక వత్తిడి తగి ్గంచి జ్ఞాపకశక్తిని పెంచేందుకు మందులు ఉపయోగపడతాయన్నారు. ఆయుర్వేద వైద్యంద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా విద్యార్థులు చురుకుదనంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. కొంతమంది విద్యార్థులకు రాగి లడ్డూలను అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి.మండల వైద్యాధికారి సురేష్, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారిణి ఝాన్సీ సౌజన్య, ఆయుష్ సిబ్బంది స్వాతి, ప్రభాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పిటిసి



**కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 21**

సింగరేణి మండలం మాదారం పంచాయతీలో జిల్లా పరిషత్ నిధుల ద్వారా మంజూరైన రూ. 5లక్షల విలువ గల సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం జడ్పిటిసి వాంకుడోతు జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంతర రహదారులకు సిసి రోడ్ల నిర్మాణాలకు సంబందించి ప్రభుత్వం లక్షలాది రూపాయలు నిదులు మంజూరు చేస్తుందన్నారు. పంచాయతీలో అవసరం ఉన్న ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామాల్లో పారిశుద్య పనులు నిర్విరామంగా కొనసాగితే ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించినవారం అవుతామన్నారు. జిల్లా పరిషత్ నిధుల ద్వారా అవసరం ఉన్న గ్రామాలకు నిదుల కేటాయింపు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, ఎంపిటిసి బాగం రూపానాగేశ్వరరావు, నాయకులు జడల వెంకటేశ్వర్లు, బర్మావత్ కోటి, మధు, హరీష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కొండకొడిమలో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ శ్రీనివాసరావు

**వైరా,మార్చి21,ప్రభాతవార్త:**

కొండకొడిమ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాసరావు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యమైన తెలంగాణగా మార్చేందుకు కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనిఅన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు బిఆర్ఎస్ పార్టీని స్థాపించారని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందేవిధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వుంద్రు శ్యామ్‌బాబు, డాక్టర్ బాంధవి, ఆళ్ళ నాగేశ్వరరావు, వార్డు మెంబర్లు, కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఎన్ఎం ఉమా, ఆశా వర్కర్‌లు, వైద్య సిబ్బంది, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండి శ్రీధర్‌ను కలిసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి,మార్చి 21,ప్రభాతవార్త:



సింగరేణి సీఎండి శ్రీధర్ ఇటీవల ఎన్ఎండిసి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా నియోజకవర్గ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మంగళవారం హైదరాబాదు లోగల ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి కాలరీస్ సిఎండిగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌ను జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితువడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు

## నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టం చెల్లించాలి





తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త

అకాల వర్షాల కారణంగా మండలంలో నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్ట పరిహారం చెల్లించాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రైతులతో కలిసి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చి, వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నంబూరి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని లెక్కించి, రైతులకు ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. రైతులకు ఫసల్ బీమా యోజన అమలుచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు వారి తరఫున బిజెపి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా, ఐటి కం సెల్ కన్వీనర్ నల్లమోతు నరేష్, చిన్ని కృష్ణ, వెంకట్, రైతులు మల్లేడి రామారావు, మద్దిబోయిన పంపాద్రి, దొడ్డ నరసింహారావు, బొంతు శ్రీను, రాగం వీరభద్రం, సుధా వెంకటేశ్వర్లు, కె. నగేష్, రాయపాటి నరసింహారావు, బీరెల్లి సామేలు, గుడ్ల వెంకటి, బెజవాడ నరసింహారావు, మాగం నాగయ్య, తోట పిచ్చయ్య, బెజవాడ బాబు, పడాల నరేష్, తోట బ్రహ్మం, తోట వెంకటయ్య, సుంకర వేలాద్రి, కాలసాని సైదులు, గోవింద్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు బస్‌పాస్ మేళా క్యాంప్‌లు



తల్లాడ, మార్చి 21, ప్రభాతవార్త

దివ్యాంగులకు బస్‌పాస్ మేళా క్యాంప్‌లు నిర్వహించడం అభినందనీయం అని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి అన్నారు. మంగళవారం తల్లాడ రైతు వేదికలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్‌మేళా కార్యక్రమంలో మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులు 50 శాతం రాయితీతో కూడిన ఆర్టిసి వారు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల బాధలను అర్థం చేసుకుని సత్తుపల్లి ఆర్టిసి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి గ్రామపంచాయితీలో ఇలాంటి దివ్యాంగుల బస్‌పాస్ మేళా క్యాంప్‌లు ఏర్పాటు చేయడం హర్షిందగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయితీ ఈఓ వై. సువర్ణ ఉమా, పొట్టేటి బ్రహ్మారెడ్డి, సత్తుపల్లి డిపో లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ ఎస్కె. మునీర్ పాషా, సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ



కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంకు సర్పంచ్ గుగులోతు లక్ష్మి మంగళవారం కుర్చీలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంకు చిన్న పిల్లలు వచ్చి పౌష్టికాహారం పొందాలని, లోపల పిల్లలకు క్రమ శిక్షణ నేర్పించేందుకు కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను ఆమె కోరారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్‌వాడీ సౌకర్యాలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి, పిఎస్ఆర్ యూత్ జిల్లా నాయకులు గుగులోతు ప్రసాద్, ప్రముఖులు ధరావత్ లాలు, మోతీలాల్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పాలకవర్గం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఆరోగ్య వైద్య కుటుంబ వైద్య విధానాలపై అవగాహన సదస్సు

కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త



కల్లూరు గర్ల్స్ హైస్కూల్‌లో మంగళవారం తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ ఆరోగ్య వైద్య కుటుంబ వైద్య విధానాలపై ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీ పెనుబల్లి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్, మెడికల్ ఆఫీసర్ హోమియో ఆయుష్ వైద్య సిబ్బంది ఎం. వెంకటేశ్వరరావు, జి. రాంప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి వైద్య విధానంపై అవగాహన, అనేక వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి బీరవల్లి రఘు, నారాయణపురం సర్పంచ్, జిల్లా జడ్పి కోఆప్షన్ సభ్యులు, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు, స్టాఫ్ పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు ఆయుష్ హెల్త్ కిట్లు, స్కూల్ పిల్లలకు రాగి లడ్డు పంపిణీ చేశారు.

## మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు



కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్య మహిళ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైద్యులు ఇష్రత్ తబస్సుమ్ ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. బిపి, షుగర్, రక్తహీనత, థైరాయిడ్, రొమ్ము పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్, నెలసరి పరీక్షలు, రక్త పరీక్షలు, నోటి కుహార పరీక్ష తదితర పరీక్షలు మహిళలకు ప్రత్యేకంగా ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, ఎర్రబోయినపల్లి, ముచ్చవరం, చంద్రుపట్ల ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ప్రతి మంగళవారం ప్రతి మహిళ పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి మంగళవారం వినియోగించుకోవాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆయుష్ ఆరోగ్య వైద్య విధానాలపై అవగాహన సదస్సు



పెనుబల్లి, మార్చి 21, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రాష్ట్ర పాఠశాలల్లో సాంప్రదాయ వైద్య విధానాలపై ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ హోమియో విశ్వ పెనుబల్లి మండలం హోమియో డాక్టర్ బి. శ్రీనివాస్ నాయక్, వైద్య సిబ్బంది ఎం. వెంకటేశ్వరరావు, జి. రాంప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ నిర్వహించే వైద్య సిబ్బంది వైద్య విధానాలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయుష్ వారి ఆధ్వర్యంలో హెల్త్ ఎవేర్‌నెస్ ప్రోగ్రాం కిడ్స్ పంపిణీ చేశారు. మండల పరిధిలోని ఉప్పలచిలక గ్రామంలోని కేజీబివి గర్ల్స్ స్కూల్ అండ్ హాస్టల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల నాయకులు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, పెనుబల్లి మార్చి 21, ప్రభాతవార్త



తెలుగు నూతన సంవత్సరాది శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ, తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ శోభకృత్ రోజున అంత శోభయమానంగా విరజిల్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ఈ సంవత్సరం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందటం సంతృప్తినిచ్చిందన్నారు. రైతులు ఆనందంతో, పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. ఈ శోభకృత్ సంవత్సరంలో అన్ని పారద్రోలి అన్నింటా శుభం జరగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు.

## జర్మిబాబును పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు, మార్చి 21, ప్రభాతవార్త

శాంతినగర్ ఇమ్మానియేల్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్, ఏఐసిసి జిల్లా అధ్యక్షులు గౌడిపేరు జర్మిబాబుకు హైద్రాబాద్ కిమ్స్ హాస్పటల్‌లో ఇటీవల గుండె శస్త్ర చికిత్స నిర్వహించగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం హాస్పటల్‌కు వెళ్ళి వారిని పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్రతో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోడి కూతకు ముందే గ్రామాల్లో మద్యం సీసాల మోత

■ ఎమ్మార్పీ దరలకు కంటే రూ. 40లు అదనం ■ పవిత్రమైన బడి , గుడికి ప్రక్కనే బెల్ట్ షాపులు

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
మందు బాబులకు కావాల్సిన మద్యాన్ని ఎమ్మార్పీ ధరకు ఇవ్వకుండా బెల్ట్ షాపులకు అన్ని రకాల బ్రాండెడ్ మధ్యాన్ని సరఫరా చేస్తూ వైన్ షాప్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారు. ప్రభుత్వం రిజర్వేషన్ ప్రాతిపదికన జనాభాకి అనుగుణంగా తిరుమలాయపాలెం మండలానికి మంజూరైన 5వైన్ షాపులను కొందరు వ్యక్తులు టెండర్ ద్వారా సొంతం చేసుకున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన దళారులు సిండికేట్‌గా మారి టెండర్‌లో వైన్స్ దక్కించుకున్న వారి నుండి రూ. లక్షలు పెట్టి నింబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేశారు. ఇదిలా ఉండగా సిండికేట్ ధళారులు వైన్ షాప్‌లో మద్యం ధరలు పెంచి వినియోగదారులు అడిగిన బ్రాండ్ మద్యాన్ని ఇవ్వకుండా అనుమతి లేని బెల్ట్ షాపులకు అన్ని రకాల మద్యాన్ని అధిక ధరలను సరఫరా చేస్తూ రూ. కోట్లు గడిస్తున్నారు. వైన్ షాప్‌లో దొరకని



మద్యం బెల్ట్ షాపులో మాత్రం రూ. 40లు అదిక ధరకి దొరుకుతుంది.

**– చేష్టలూడిగి చూస్తున్న ఎక్సైజ్ శాఖ....**

పొద్దుందాక కాయ కష్టం చేసుకుని వచ్చిన ప్రజలకు కోరుకున్న మద్యం ఇవ్వకుండా వైన్ షాప్ నిర్వాహకులు మొండి చెయ్యి చూపిస్తున్నారు. మధ్యాన్ని బెల్ట్ షాపులకి సరఫరా చేసే విషయం తెలిసినా కూడా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు రకాల విమర్శలు వస్తున్నాయి. వైన్ షాప్ సిండికేట్ దళారుల నుండి పెద్ద ఎత్తున అమ్యామ్యాలు అందుకుని ఎక్సైజ్ అదికారులు చేష్టలుడిగి చూస్తున్నారని స్దానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం బెల్ట్ షాపులకు ఏలాంటి అనుమతి లేదు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యాలయాలకు, దేవాలయాలకు, జాతీయ రహదారులను ఆనుకునిబెల్ట్‌గ షాపులకు ఏర్పాటు చేసిన కూడా ఎక్సైజ్ అదికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. జాతీయ రహదారి వారగా ఉన్న వైన్ షాపులను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించారు. సిండికేట్ నిర్వాహకులు ఇవేమీ పట్టనట్లుగా దమ్మాయిగూడెం లో వైన్ షాప్‌ను ఏర్పాటు చేసి ఎంచక్కా అదే వైన్ షాప్ నుండి బెల్ట్ షాపులకి మద్యాన్ని విక్రయిస్తున్నారు. దీంతో పాటుగా రహదారి వారగా ఉన్న వైన్ షాపులో బెల్ట్ షాపుల్లో మద్యం సేవించిన మందుబాబులు రోడ్ల ప్రమాదాలకు గురై వారి కుటుంబాలకు శోకాన్ని మిగులుస్తుండగా కుటుంబాలు మాత్రం రోడ్డున పడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బెల్ట్ షాపులను సిండికేట్ వ్యాపారంపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సంక్షేమ పధకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

*గ్రామాలలో సమీక్షా సమావేశాలలో బీఆర్ఎస్ నేతలు*

**సత్తుపల్లి,మార్చి 21,ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా, ప్రతి కార్యకర్త మరియు నాయకులు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల మరియు గ్రామస్థాయి నాయకులు పట్టణం, గ్రామాలలో జరిగిన సమీక్షా సమావేశాలలో నేతలు మంగళవారం పిలుపునిచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని మెజార్టీతో మూడవ సారి విజయ దుందుబి మ్రోగించాలని అందుకు ఇప్పటి నుంచే కార్యకర్తలు, నాయకులు చైతన్యవంతం కావాలని సీఎం కేసీఆర్ మరియు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలు మరియు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయయ సూచనల మేరకు పట్టణ, గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనాలకు సంసిద్ధం చేస్తూ సమీక్షా సమావేశాలను నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీలోని 6,7,18,21,22,23వ వార్డులలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె రఫి, మల్లూరు అంకం రాజులు ఆయా వార్డులలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్, రైతు బంధు, రైతు భీమా,



ఆసరా పింఛన్లు తదితర పథకాలను నాయకులు ప్రజలకు వివరిస్తున్నారు. అదే విధంగా వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి ఇంకా కావాల్సినటువంటి పనులపై ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు తోట సుజలారాణి, మహ్మద్ అనీషా, షేక్. చాంద్‌పాషా, షేక్. గ్రాండ్ మౌలాలీ, మల్లూరు పద్మావతి మరియు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్‌లు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని తుంబూరు, కిష్టాపురం, రుద్రాక్షిపల్లి,కొత్తూరు, సధాశివునిపాలెం, తదితర గ్రామాలలో పై నాయకులతో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఆపార్టీ నాయకులు హరికృష్ణారెడ్డి, దొడ్డా శంకర్‌రావు, జెడ్పిటీసీ కె. రామారావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి ఎంపిటీసీల సంఘం అధ్యక్షులు తుమ్మూరు కృష్ణారెడ్డిలు ఈ సమీక్షా సమావేశాలలో పాల్గొని త్వరలో నియోజకవర్గ స్థాయిలో జ రిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని సమావేశంలో వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ పురోషత్తం, జగ్గారెడ్డి, సదాశివునిపాలెం సర్పంచ్, ఉప సర్పంచ్‌లు తుమ్మూరు సర్వసతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మందపాటి సూర్యప్రకాష్‌రెడ్డి, ఆత్మ డైరెక్టర్ వినుకొండ వెంకట రామయ్యలు, సొసైటీ అధ్యక్షులు చిలుకుర్తి కృష్ణమూర్తి, శ్రీధర్‌రెడ్డి , ఆయా గ్రామ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**తిరుమలాయపాలెం, మార్చి 21, ప్రభాతవార్త :**



మేడిదపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరిగిన మిషన్ అంత్యోదల గ్రామసభ మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ బండ్ల విజయ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలో ప్రతి ఇంటికి చేర్చేందుకు గ్రామ పంచాయితీ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తుందని గ్రామంలో అవినీతికి తావు లేకుండా పాలన సాగిస్తున్నామని అన్నారు. ప్రతీ పథకం ప్రజలకు చేరుకునేలా, అవినీతి రహిత పాలన అందిస్తామన్నారు. అదే విధంగ్గా రామీణ ఉపాధి పథకం కింద పనిచేస్తున్న కూలీలను ఉద్దేశించి జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరు పనికి డిమాండ్ పెట్టుకోవాలని డిమాండ్ పెట్టిన ప్రతీ ఒక్కరు 5గంటలకు తగ్గకుండా పని చేయాలని అప్పుడే రూ. 257లు పూర్తి స్దాయిలో పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాలే ఉపేందర్, ప్రజలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

*ఎకరాకు రూ. 50వేలు నష్ట పరిహారం అందించాలి*

**చింతకాని, మార్చి 21, ప్రభాతవార్త :**
ఇటీవల కురిసిన అకాల వర్షం వల్ల మొక్కజొన్న పంట నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు డా॥ వాసిరెడ్డి రామనాథం మంగళవారం కోరారు. పాతర్లపాడు గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ మధ్య కురిసిన గాలి, వాన, వడగల్లు వాన వలన మొక్కజొన్న, పెసర, మామిడి తోటలు వేసిన రైతులు భారీగా నష్టపోవడం జరిగిందన్నారు. వారికి ఎకరానికి రూ. 50వేల నష్టపరిహారంగా ఇచ్చి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పంట భీమా పథకాన్ని అమలు చేసి ఉంటే రైతులకి ఇంత నష్టం ఉండేది కాదన్నారు. పంట భీమా పథకం అమలు చేయనందున రాష్ట్ర ప్రభుత్వం బాద్యత వహించి నష్టపోయిన రైతుల్ని వెంటనే ఆదుకోవాలన్నారు. పాతర్లపాడు గ్రామంలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నున్నా తాజుద్దీన్, బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, నాయకులు తెలుకుంట్ల శ్రీనివాసరావు, తిరుమలరావు, గ్రామ అధ్యక్షులు తల్లూరి శేషయ్య, మండేపూడి రామకృష్ణ, వీరబాబు, రామారావు, నారాయణ, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.




## ప్రవీణ్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**తిరుమలాయపాలెం, మార్చి 21 ప్రభాతవార్త:**
ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన సూర్య పత్రిక పాత్రికేయుడు ప్రవీణ్ కుమార్‌ని బీఆర్ఎస్ నాయకులు కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్‌లు మంగళవారం ఆయన నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహా మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అధైర్య పడవద్దని, అండగా తాము ఉంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిషోర్, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకి న్యూట్రీషన్ కిట్ పంపిణీ




**తిరుమలాయపాలెం, మార్చి 21 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం విద్యార్థినులకు ఆయుష్ హెల్త్ డిపార్మెంట్ ఆధ్వర్యంలో న్యూట్రీషన్ కిట్ పంపిణీ చేశారు. ఈ కిట్‌లో బ్రహ్మీ గ్రాన్యూల్ అందించామని, ఇవి విద్యార్థుల్లో వ్యాధి నిరోధక శక్తి, జ్ఞాపకశక్తి పెరగడానికి ఉపయోగపడుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యే అధికారి రమా కుమారి, వైద్యాధికారులు వై. ఉపేందర్, కనక మహాలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయుడుపేట గ్రామానికి రేషన్‌షాపు మంజూరు

**ఖమ్మం రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:**
ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట గ్రామానికి పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రత్యేక రేషన్‌షాపు మంజూరు చేయించారు. దీనితో గ్రామస్తుల దశబ్దాల కల నెరవేరబోతుంది. పెద్దతండా పంచాయతీలోని నాయుడుపేట గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా రేషన్ కోసం సూర్యాపేట టూ హైదరాబాద్ హైవే రోడ్డు దాటుకుని జలగం నగర్‌లోని రేషన్‌షాపుకు వెళ్ళేవారు. దీనివలన తరచూ రోడ్డు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయి. ఈ విషయంపై చాలా సంవత్సరాల నుండి ఎంతో మంది నాయకులకు విన్నవించిన ఫలితం లేకపోయింది. సమస్యను నాయుడుపేట గ్రామస్తులు ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుల సహకారంతో పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కందాళ సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామానికి రేషన్‌షాపును మంజూరు చేయించి నోటిఫికేషన్ ఇప్పించారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి రేషన్‌షాపు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కందాళకు గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆయుర్వేద వైద్యం ఆరోగ్యానికి ఎంతో మేలు

**- హోంమంత్రి ఎండి.అలి**

**-ఆయుర్వేద వైద్యానికి ఆయుష్షు పోసిన డాక్టర్ జమాల్ ఖాన్**

**-వనమూలికా వైద్య సేవలను కొనియాడి సత్కరించిన మంత్రి**



భద్రాచలం ప్రభాతవార్త:

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ ఆయుర్వేద ఔషధ వనమూలిక వైద్య సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి మహమ్మద్ అలీ సాదరంగా ఆహ్వానించి తన వైద్య సేవలను కొనియాడుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జమాల్ ఖాన్‌తో మాట్లాడుతూ.. వనమూలిక వైద్యం ఎంతో విశిష్టతతో కూడినదని పురాతన కాలం నుండి మానవాళికి ఉపయోగడపే ఆయుర్వేద వైద్య విధానం గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. గ్లోబల్ వార్మింగ్‌తో రోజురోజుకు వాతావరణం వేడెక్కి భూమిపై జీవరాశి మనుగడకే సవాలుగా మారిందన్నారు. మనిషి స్వార్ధానికి అడవులను విచక్షారహితంగా నరికి వేయడంతో ఎంతో విలువైన ఔషధ మొక్కలు అంతరించి పోయాయని అన్నారు. మానవ మనుగడకు అవసరమయ్యే వనమూలికా ఔషధ మొక్కలు నాటి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి భావి తరాలకు ప్రాణ వాయువును అందించాలన్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ఇలాంటి వైద్యాన్ని హైద్రాబాద్ వంటి మహానగరంలో కూడా క్యాంప్ నిర్వహించాలని ఆయన కోరగా జామాల్ ఖాన్ సమాధానం ఇస్తూ వనమూలికలు సరిపడా లభించడం లేదని, సిబ్బంది మరికొంత మంది వైద్యులు అవసరం ఉంటుందని అన్నారు. అంతేగాక కొంతమంది ఆల్లోపతి వైద్యులకు ఆయుర్వేదంలో శిక్షణ ఇచ్చి తద్వారా ఎక్కువ పేషెంట్లకు వైద్య సేవలందించలన్నారు. ఔషధ మొక్కలు పెంచేందుకు గాను అటవీశాఖ అధికారులతో మాట్లాడి ఏ మేరకు ఔషధ మొక్కలు అవసరం ఉంటాయో తెలియజేస్తూ అటవీశాఖవారికి ఆదేశాలు జారీ చేసి, ఔషధ మొక్కలు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి తెలిపారు. అనంతరం తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం నిమ్మల గూడెం గ్రామంలో, ఒడిస్సా రాష్ట్రంలోని మల్కంగిరి జిల్లా, మోటు తాలుకా ఇస్మాయిల్ నగర్, ఎటపాక ప్రాంతాల్లో వారాంతపు క్యాంపులను నిర్వహించి వేల మంది రోగులకు అల్పాహార భోజనాలు ఏర్పాటు చేస్తూ కనీసం కన్సల్టెన్సీ ఫీజు కూడా లేకుండా ఉదార భావంతో కేవలం ఆయుర్వేద మందులపై ఖర్చులు మాత్రమే తీసుకుంటూ రోగులకు ఇస్తున్నారని కొనియాడారు. విష సర్పాల బారినపడి మృత్యువుకు చేరువవుతున్న దశలో సుమారు 25వేల మంది పాము కాటు బాధితులను ఉచితంగా మందులను అందించి ప్రాణభిక్ష పెట్టారని తెలిపారు. కరోనా కష్టకాలంలో లక్షలాదిమంది కరోనా బాధితులకు ఉచితంగా ఆయుర్వేద పద్ధతిలో ప్రత్యేమైన ఔషదాన్ని తయారుచేసి అందించి ప్రాణదాతగా నిలిచాం్నారు. అనాదిగా ఆయుర్వేదమే మానవాళికి ఆరోగ్యాన్ని ప్రసాదించే దివ్య ఔషధ గుణాలున్న సంజీవని అని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ మాజీ నియో జకవర్గ ఇంచార్జ్ మానే రామకృష్ణ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ కర్ర అనిల్‌రెడ్డి, ఎస్కే షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేయాలి

**-మణుగూరు పూల మార్కెట్ సెంటర్‌ను ప్రొఫెసర్ జయశంకర్ సార్ సర్కిల్‌గా మార్చాలి**

**-మణుగూరు మున్సిపాలిటీ అధికారుల సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 21ః

మణుగూరు మున్సిపాలిటీలో ప్రతి వార్డులో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేయాలని, అన్ని రకాలుగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం కరకగూడెం మండలం కుర్నవల్లి గ్రామంలోని తన స్వగృహం నందు మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన డ్రైన్లు, అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందుకు అవసరమైన నిధులు మంజూరు చేసిందన్నారు. మణుగూరు పట్టణంలోని మెగా పల్లెప్రకృతి వనంలో అందమైన లైటింగ్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలన్నారు. మణుగూరులో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ఉన్న స్థలంలో సర్కిల్‌ను అభివృద్ధి చేసి కొత్తగా కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. మణుగూరు పట్టణంలోని పూల మార్కెట్ సెంటర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ సర్కిల్‌గా అధికారికంగా నామకరణం చేయాలన్నారు. అక్కడే ప్రొఫెసర్ జయశంకర్ సార్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. నాయుడు కుంట చుట్టూ సిమెంట్ రహదారి, అందమైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. తొలుత మణుగూరు మున్సిపాలిటీలో చేపట్టబోయే అభివృద్ధి పనులుపై సుదీర్ఘంగా అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

# కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను అందరూ నిరసించాలి : సీపీఎం

జూలూరుపాడు, మార్చి 21 – ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రానికి చేరుకుంది. ఊరు వెలుపల నుంచి నాయకులు కార్యకర్తలు ద్విచక్రవాహనాలతో ఘనంగా స్వాగతం పలికారు. సీపీఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయడమే లక్షనయంగా యాత్ర కొనసాగుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వస్తే మత చిచ్చులు , కుల చిచ్చులు పెడుతుందని అన్నారు. కేంద్రం తీసు కొచ్చిన నూతన విద్యావిధానం ద్వారా మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అందని ద్రాక్షలాగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర రథసారది రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, కాసాని ఐలయ్య, యాస నరేష్, గార్లపాటి పవన్, అభిమిత్ర పాల్గొన్నారు.

# 'ఆరోగ్య మహిళ'పై మహిళలకు అవగాహన కల్పించాలి

**-కంటి వెలుగును సద్వినియోగం చేసుకొండి**

**-దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ అనుదీప్**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన "ఆరోగ్య మహిళ" కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ వైద్యఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ పర్యటించి మండలంలో అమలవుతున్న కంటి వెలుగు, ఆరోగ్య మహిళా కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. తొలుత మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద పోలీసు డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో రూ. 2కోట్ల నిధులతో నిర్మించే క్రీడామైదాన స్థలాన్ని ఆయన పరిశీలించారు. క్రీడామైదానం పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపారు. అనంతరం పర్ణశాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కాశీనగరం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కంటి వెలుగుకు వచ్చిన వృద్ధులకు కళ్ళజోళ్ళను అందించారు. కంటి వెలుగు కార్యక్రమంలో అంధత్వ నివారణ కోసం చేపట్టిన కార్యక్రమం గురించి గ్రామాలలో ప్రజలకు తెలియజేసి ప్రజలు క్యాంపుకు వచ్చేలా తరలించే బాధ్యతను పంచాయతీ సిబ్బంది తీసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం పర్ణశాల పీహెచ్‌సీని సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మహిళల ఆరోగ్యం కోసం మహిళలు ఎదుర్కొంటున్న 8 రకాల ఆరోగ్య సమస్యలపై డివిజన్‌లోని ఒక పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమంలో పర్ణశాల పీహెచ్‌సీని ఎంపిక చేసి ప్రతి మంగళవారం మహిళలకు పరీక్షలునిర్వహించి మందులు పంపిణీ చేయనుంది. ఈ కార్యక్రమాన్ని పర్ణశాల పీహెచ్‌సీలో గత కొన్ని వారాలుగా నిర్వహిస్తున్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమానికి మహిళలు వచ్చే సంఖ్యను పీహెచ్‌సీ వైద్యాధికారి రేణుకారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న 8 రకాల ఆరోగ్య సమస్యలపై పీహెచ్‌సీలో ప్రాథమిక చికిత్సలు చేసి పెద్ద సమస్య ఎదుర్కొంటున్న మహిళలను జిల్లా హెడ్‌క్వార్టర్ కొత్తగూడెం రిఫర్ చేస్తున్నట్లు డీఎం అండ్ హెచ్‌వో డా. శిరీష కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. కొత్తగూడెం వెళ్ళేందుకు మహిళా రోగులు ఇబ్బందులు పడుతారని, దగ్గరలో ఉన్న భద్రాచలంకు తరలించవచ్చు కదా అని కలెక్టర్ డీఎం అండ్ హెచ్‌వోను ప్రశ్నించగా వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ హెడ్‌క్వార్టర్‌కు తరలించాలని ఆదేశాలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి ఆమె తీసుకువెళ్ళగా కమీషనరేట్‌లో మాట్లాడి రోగులకు ఇబ్బంది కలుగకుండా దగ్గరలో ఉన్న భద్రాచలంకు తరలించేలా చర్యలు చేపడతామని కలెక్టర్ డీఎం అండ్ హెచ్‌వోకు తెలిపారు. అనంతరం చిన్న బండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. గత సంవత్సరం జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైన చిన్నబండిరేవు గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20లక్షలను ప్రకటించింది. ఈ నిధులతో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించారు. వీలైనంత త్వరిత గతిన గ్రామపంచాయతీ కార్యాలయం నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావు, ఆర్ఐలు ఆది నారాయణ, లక్ష్మయ్య, ఆరోగ్య మహిళ స్టేట్ అ బ్జ ం ్వ ం్ డా. సైదులు, పలువురు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, వ ం ం డ ్ ల అ ది కా ం ్ ల ం త ది త ం ్ ల ం పాల్గొన్నారు.





